## అధ్యాయము 41

# ఫరో యొక్క గూఢమైన కలలు

తన సహోదరులచే మరియు తన యజమానుని భార్యచే మోసగించచబడిన తరువాత, యోసేపు చెరసాలలో ఉండగా ఎంతగానో ఆయన ప్రోత్సహించిన పానదాయకపు అధిపతిచే కూడా యోసేపు మర్చిపోబడ్డాడు. అయినను, యోసేపుకు కలల భావమును చెప్పగల సామర్థ్యము ఉన్నదను విషయము– అనగా, సమస్తమును గ్రహించగల దేవునితో ఆయనకున్న సంబంధమును గూర్చి తెలియజేయబడుటకు– సమయము వచ్చింది మరియు ఆ ప్రతిభ మరలా అవసరపడింది. ఈ పరిస్థితుల గుండా, యోసేపు చెరసాల నుండి విడిపింపబడి రాజభవనములోనికి మరలా ఎత్తబడ్డాడు.

### ఫరోకు కలిగిన కలలను విశదపరచుటకు అక్కడి జ్యోతిష్యులు విఫలమవ్వడం (41:1-8)

**1రెండేండ్లు గడిచిన తరువాత ఫరో ఒక కల కనెను. అందులో అతడు ఏటిదగ్గర
నిలిచియుండగా 2చూపునకు అందమైనవియు బలిసినవియునైన యేడు ఆవులు
యేటిలోనుండి పైకి వచ్చుచు జమ్ములో మేయుచుండెను. 3వాటి తరువాత
చూపునకు వికారమై చిక్కిపోయిన మరి యేడు ఆవులు ఏటిలోనుండి పైకి వచ్చుచు
ఏటి యొడ్డున ఆ ఆవులదగ్గర నిలుచుండెను. 4అప్పుడు చూపునకు వికారమై
చిక్కిపోయిన ఆ ఆవులు చూపునకు అందమై బలిసిన ఆవులను
తినివేయుచుండెను. అంతలో ఫరో మేలుకొనెను. 5అతడు నిద్రించి రెండవసారి కల
కనెను. అందులో పుష్టిగల యేడు వెన్నులు ఒక్క దంటున పుట్టుచుండెను.
6మరియు తూర్పు గాలిచేత చెడిపోయిన యేడు పీల వెన్నులు వాటి తరువాత
మొలిచెను. 7అప్పుడు నిండైన పుష్టిగల ఆ యేడు వెన్నులను ఆ పీలవెన్నులు
మింగివేసెను. అంతలో ఫరో మేలుకొని అది కల అని గ్రహించెను. 8తెల్లవారినప్పుడు
అతని మనస్సు కలవరపడెను గనుక అతడు ఐగుప్తు శకునగాండ్రనందరిని అక్కడి
విద్వాంసులనందరిని పిలువనంపి ఫరో తన కలలను వివరించి వారితో చెప్పెను గాని
ఫరోకు వాటి భావము తెలుపగలవాడెవడును లేకపోయెను.**

**వచనము 1.** పానదాయకుల అధిపతికిని మరియు భక్ష్యకారుల అధిపతికి యోసేపు తమ తమ కల భావములను చెప్పి **రెండేండ్లు గడిచినవి.** ఆయన ఇంకను చెరసాలలోనే ఇంకను మూలుగుచూ ఉన్నాడు, కాని పానదాయకుల అధిపతి ఫరో బల్లనొద్ద ద్రాక్షారసమును అందించే తన మునుపటి స్థితికి చేర్చబడ్డాడు.

యోసేపు కలల భావమును తెలిపిన ఆ ఫరో యొక్క పేరును తెలుసుకొనుటకు పరిశుద్ధ గ్రంథపు విద్యార్థులు సుదీర్ఘంగా ప్రయత్నం చేస్తుండగా, ఇక్కడి కథనము ఆ రాజు యొక్క పేరును గాని లేదా ఆ రాజకుటుంబమును గూర్చి గాని ఏమియు చెప్పుటలేదు. ఈ కథలో యోసేపే ముఖ్యమైన పాత్ర గనుక సుస్పష్టంగా ఆ రాజును గూర్చిన విషయములు అంత ప్రాముఖ్యమైనది కాదు. యాకోబు యొక్క కుటుంబమును ఐగుప్తుకు తెచ్చుటకు, అక్కడ వారు నివసించి మోషే నాయకత్వము క్రింద నిర్గమము జరుగునంత వరకు విస్తరించ లాగున అక్కడకు వచ్చుటకు దేవుడు ఉపయోగించుకున్న మానవ సాధనం ఈ రాజు (15:13-16).

యోసేపు కాలములో ఫరోను గూర్చియు మరియు ఆయన రాజకుటుంబమును గూర్చియు సమాచారము కొదువుగా ఉన్నప్పటికీ, ఈ పరిశుద్ధ గ్రంథపు కథనము యొక్క తారీఖు మరియు చారిత్రకతను గూర్చి ఎంతో ఊహాగానము మరియు వివాదము నడుస్తుంది. ఐగుప్తులోనికి యాకోబు ప్రవేశించుటకుగాను సాధ్యమగు సంవత్సరములుగా క్రీ. పూ. 1876 నుండి క్రీ. పూ. 1660 మధ్య సంవత్సరములు ప్రతిపాదించబడ్డాయి.[1] పండితులు తెలుపుతున్న ఈ రెండు మూల సంవత్సరముల మధ్య కాలము సరియైనదిగా ఉంది, మరియు యోసేపు ఐగుప్తునకు తీసుకొనపోబడి హిక్సోల రాజకుటుంబము యొక్క ప్రారంభ కాలములో ఫరో ముందు ప్రవేశపెట్టబడినట్లుగా తెలుస్తుంది. హిక్సోలు అనువారు సెమిటిక్ మూలమును కలిగిన ఆసియా విదేశీయులు, మరియు వారి పూర్వ నాయకుల మరియు వారి దేవతలా పేరులు సిరియా మరియు కనాను ప్రభావం వారిపై ఉన్నట్లుగా తెలుపుతున్నాయి.[2] వారు ఐగుప్తును స్వాధీనపరచుకున్న కాలము బహుశా క్రీ. పూ. 1550లో జరిగి ఉంటుంది.[3] యోసేపు కూడా సెమిటిక్ విదేశీయుడే గనుక, ఆ చెరసాల అధిపతి నుండి మరియు ఫరో నుండి కూడా అతను పొందిన అనుకూల పరిగణను ఇది వివరిస్తుంది.

ఖచ్చితమైన చారిత్రిక సమయము ఏమైనప్పటికీ కూడా, యోసేపు గమ్యములోను మరియు అతని కుటుంబము యొక్క భవిష్యత్తులోను ఒక గొప్ప మార్పు **ఫరో ఒక కల కనినప్పుడు** జరిగింది, ఈ కల రెండు భాగాలుగా వచ్చి ఆయనను గొప్పగా ఇబ్బంది పెట్టింది. మొదటి కలలో, ఆయన **ఏటిదగ్గర నిలిచి** ఉన్నాడు. నైలు నది అనునది ఐగుప్తు దేశమునకు ఆయువుపట్టుగా ఉంది, దేశమునకు సంపదను మరియు బలాన్ని ఇస్తుంది.

**వచనములు 2-4.** రాజు **అందమైనవియు బలిసివినవియునైన ఏడు ఆవులు నదిలో నుండి రావడం** చూచాడు. సాధారణంగా పశువులు "సూర్యుని నుండి మరియు కీటకాల నుండి తప్పించుకొనుటకు వాటిని అవి నైలు నదిలో మెడవరకు ముంచుకొనేవి."[4] నీటిలో నుండి బయటకు వచ్చిన తరువాత, ఆ ఆవులు **జమ్ములో మేయుచుండెను** (41:2). ఈ మొక్కలకు ఇవ్వబడిన పదము, దీనినే "రెల్లు గడ్డి" అని కూడా అనువదించవచ్చు (NRSV). ఈ పదము אָחוּ (*'achu*), ఐగుప్తులో ఉద్భవించి హెబ్రీ భాషలో అరువుతీసుకున్న పదముగా అయి, నైలు నది యొక్క బురదలో పెరిగే జమ్ము మొక్కలను సూచిస్తుంది. ఐగుప్తులో వర్షము అధిక శాతం తక్కువే అయినప్పటికీ, నైలు నదిలో వచ్చే వార్షిక వరద ప్రజలను పోషించుటకు, అదే విధంగా పంటలకు మరియు పశువులకు కావాల్సిన సమృద్ధియైన నీటిని అందించేది. నదికి దగ్గర ఉన్న బురదతో కూడిన గడ్డి పశువులు మేయుటకు సమృద్ధిగా ఉండేది.

తరువాత **చూపునకు వికారమై** (అక్షరాలా, "చూచుటకు విహీనంగా ఉండటం") **చిక్కిపోయిన** ("పలుచని"; NRSV) **మరి యేడు ఆవులు ఏటిలోనుండి పైకి వచ్చుచు**ఉన్నాయి. అవి **ఏటి యొడ్డున ఆ ఆవులదగ్గర నిలుచుండెను** (41:3). ఆశ్చర్యంగా, బలహీనమైన ఎముకల గూడులైన ఈ **ఆవులు** బురదలో ఉన్న గడ్డిని మేయలేదు. కాని, అవి ఏడు **అందమైనవియు మరియు బలిసినవియునైన ఆవులను** మ్రింగివేశాయి. కలవరభరితమైన ఈ దృశ్యము **ఫరోకు** నిద్ర నుండి మేల్కొనేలా చేసింది (41:4).

**వచనములు 5-7.** రాజు మరలా **నిద్రించి రెండవసారి కల కనెను.** ఈ రెండవ కలలో వెన్నులు ఉన్నాయి, ఇవి ఐగుప్తులోని వ్యవసాయమునకు ప్రధానమైన పంటగా ఉన్నాయి. **అందులో పుష్టిగల యేడు వెన్నులు ఒక్క దంటున పుట్టుచుండెను** అని ఆయన చూశాడు (41:5).

అప్పుడు, ఆయన మరలా చూచుచుండగా, సీనాయి అరణ్యమునుండి తూర్పు గాలిచేత చెడిపోయిన యేడు పీల వెన్నులు వాటి తరువాత మొలిచెను అని రాజు చూచాడు (41:6). అప్పుడు నిండైన పుష్టిగల ఆ యేడు వెన్నులను ఆ పీలవెన్నులు మింగివేసెను. మరలా, రాజు మేల్కొని అది కల అని గ్రహించాడు (41:7).

**వచనము 8.** కలలభరితమైన తన నిద్ర నుండి **తెల్లవారినప్పుడు** ఫరో మేల్కొనినప్పుడు, ఆయన భయపడిపోయాడు మరియు **అతని మనస్సు కలవరపడెను.** ఈ కలలకు అధీకృతమైన భావమును పొందాలనే ఆశతో, **అతడు ఐగుప్తు శకునగాండ్రనందరిని** ["జ్యోతిష్కులు-యాజకులు"[5]] **అక్కడి విద్వాంసులనందరిని పిలువనంపాడు.** అనుభవజ్ఞులైన ఈ విశదకర్తలు గూఢమైన కళలయందు తర్ఫీదు పొందిన తమ పూర్వపు పితరులచే తరాలుగా అందించబడిన అనేకమైన చేపుస్తకములను మరియు గ్రంథాలను

కలిగియుండేవారు. అనేకమైన సాంకేతికములు చిహ్నరూపక చిత్రాలను, మూల పదాలను, కలలలో వచ్చిన శ్లేషలను అర్థం చేసుకొనుటకు ఒక సహాయక సాధనములుగాను మరియు మంత్రములు గాను ఉపయోగపడేవి. సాధారణంగా, ఐగుప్తుకు చెందిన మాంత్రికులు ఈ విధానముల ద్వారా రాజు కొరకు ఒక నమ్మశక్యమైన భావమును తెలుపగలరు అని భావించబడేవారు.[6] ఈ విషయంలో, **ఫరో తన కలలను వివరించి చెప్పిన తరువాత** ఆయన చాలా నిరాశపడిపోయాడు, ఎందుకంటే **ఫరోకు వాటి భావము తెలుపగలవాడెవడును లేకపోయెను.**

## పానదాయకుల అధిపతి యోసేపును జ్ఞాపకము చేసుకొనుట

## (41:9-13)

**[9]అప్పుడు పానదాయకుల అధిపతి–నేడు నా తప్పిదములను జ్ఞాపకము చేసికొనుచున్నాను. [10]ఫరో తన దాసులమీద కోపగించి నన్నును భక్ష్యకారుల అధిపతిని మా ఉభయులను రాజసంరక్షక సేనాధిపతియింట కావలిలో ఉంచెను. [11]ఒక రాత్రి నేను అతడు మేమిద్దరము కలలు కంటిమి. ఒక్కొకడు వేరువేరు భావములు గల కలలు చెరియొకటి కంటిమి. [12]అక్కడ రాజ సంరక్షక సేనాధిపతికి దాసుడైయుండిన యొక హెబ్రీ పడుచువాడు మాతో కూడ ఉండెను. అతనితో మా కలలను మేము వివరించి చెప్పినప్పుడు అతడు వాటి భావమును మాకు తెలిపెను. [13]అతడు మాకు ఏ యే భావము తెలిపెనో ఆయా భావముల చొప్పున జరిగెను. నా ఉద్యోగము నాకు మరల ఇప్పించి భక్ష్యకారుని ప్రేలాడదీయించెనని ఫరోతో చెప్పగా.**

**వచనము 9.** తన శకునగాండ్రును మరియు విద్వాంసకారులును కలభావము చెప్పుటకు విఫలమవ్వడం **పానదాయకుల అధిపతి** గ్రహించగా, ఆయన **ఫరోతో మాట్లాడాడు. రాజు ముందు** ఆయన తన **తప్పిదములను** గూర్చి ప్రస్తావించాడు. חֵטְא (*chete'*, "పాపము") అనే పదము యొక్క బహువచన రూపమును ప్రయోగించుట ద్వారా, ఆయన రాజుకు విరోధముగా చేసిన దోషమును (40:1) అలాగే యోసేపునకు విరోధముగా చేసిన తన అతిక్రమమును కూడా సూచిస్తున్నాడు. తరువాతి వ్యక్తి విషయంలో, కలల భావమును తనకును మరియు భక్ష్యకారుల అధిపతికిని తెలుపుటలో ఈ యౌవన హెబ్రీయునికున్న ఖచ్చితమైన జ్ఞానమును ఫరోకు తెలుపుటలో విఫలమయ్యాడు (40:14, 23).

**వచనము 10.** రెండు సంవత్సరముల క్రితము జరిగిన ఈ కలల భావమును గూర్చి **ఫరో**కు తెలియజేయబడలేదు గనుక, ఆయన ఆ పానదాయకుల అధిపతితోనూ మరియు **భక్ష్యకారుల అధిపతితోనూ** ఎప్పుడు **కోపగించాడో** మరలా జ్ఞాపకము చేయవలసి ఉన్నాడు. పానదాయకుల అధిపతి అప్పుడు చోటుచేసుకున్న సంఘటనల క్రమమును చెప్తున్నాడు. ఫరో ఈ మనుష్యులను

తీవ్రమైన నేరారోపణల నేపథ్యంలో **ఉభయులను రాజసంరక్షక సేనాధిపతియింట కావలిలో ఉంచెను** (40:1-4).

**వచనము 11. అదే రాత్రి,** చెరసాలలో, వారిద్దరూ కూడా క్లిష్టమైన రెండు **కలలను** కన్నారు. ఈ ఇరువురు నిరుత్సాహపడ్డారు ఎందుకంటే ఈ కలల భావమును వారితో చెప్పుటకు వారికి ఎవరును లేరు (40:5-8).

**వచనములు 12, 13.** ఆఖరుకు పానదాయకుల అధిపతి యోసేపును **రాజ సంరక్షక సేనాధిపతికి దాసుడైయుండిన యొక హెబ్రీ పడుచువాడు**గా ప్రస్తావించాడు. ఈయనకు వారు తమ కలలను ఎలా తెలిపారో మరియు వారిద్దరికీ ఆయన వాటి భావమును ఎలా **తెలిపాడో** ఫరోకు బయలుపరచారు (40:9-19). ఆ తరువాత ఆశ్చర్యమైన ఆ భావముల ఫలితములను వివరిస్తూ: **అతడు మాకు ఏ యే భావము తెలిపెను ఆయా భావముల చొప్పున జరిగెను** అని అన్నాడు. పానదాయకుల అధిపతి **తన ఉద్యోగమునకు** తిరిగి **చేర్చబాడగా**, భక్ష్యకారుల అధిపతి మాత్రం **ప్రేలాడదీయబడ్డాడు** (40:20-22).

## ఫరో తన కలల భావమును తెలుపుటకు యోసేపును పిలిపించుట (41:14-32)

### ఫరో కనిన కలలు (41:14-24)

**[14]ఫరో యోసేపును పిలువనంపెను. కాబట్టి చెరసాలలో నుండి అతని త్వరగా రప్పించిరి. అతడు క్షౌరము చేయించుకొని మంచి బట్టలు కట్టుకొని ఫరోయొద్దకు వచ్చెను. [15]ఫరో యోసేపుతో–నేనొక కల కంటిని, దాని భావమును తెలుపగలవారెవరును లేరు. నీవు కలను విన్నయెడల దాని భావమును తెలుపగలవని నిన్నుగూర్చి వింటినని అతనితో చెప్పినందుకు [16]యోసేపు–అది నావలన కాదు, దేవుడే ఫరోకు క్షేమకరమైన ఉత్తరమిచ్చునని ఫరోతో చెప్పెను. [17]అందుకు ఫరో–నా కలలో నేను ఏటి యొడ్డున నిలుచుంటిని. [18]బలిసినవియు, చూపున కందమైనవియునైన, యేడు ఆవులు ఏటిలోనుండి పైకివచ్చి జమ్ములో మేయుచుండెను. [19]మరియు నీరసమై బహు వికారరూపము కలిగి చిక్కిపోయిన మరి యేడు ఆవులు వాటి తరువాత పైకి వచ్చెను. వీటి అంత వికరమైనవి ఐగుప్తు దేశమందు ఎక్కడను నాకు కనబడలేదు. [20]చిక్కిపోయి వికారముగానున్న ఆవులు బలిసిన మొదటి యేడు ఆవులను తినివేసెను. [21]అవి వాటి కడుపులో పడెను గాని అవి కడుపులో పడినట్టు కనబడలేదు, మొదట ఉండినట్లే అవి చూపునకు వికారముగా నుండెను. అంతలో నేను మేలుకొంటిని. [22]మరియు నా కలలో నేను చూడగా పుష్టిగల యేడు మంచి వెన్నులు ఒక్క దంటున పుట్టెను. [23]మరియు**

**తూర్పు గాలిచేత చెడిపోయి యెండిన యేడు పీలవెన్నులు వాటి తరువాత మొలిచెను. [24]ఈ పీలవెన్నులు ఆ మంచి వెన్నులను మ్రింగివేసెను. ఈ కలను జ్ఞానులకు తెలియ జెప్పితిని గాని దాని భావమును తెలుపగలవారెవరును లేరని అతనితో చెప్పెను.**

**వచనము 14.** ఈ వచనము యోసేపు ఒక సెమిటిక్ బందీ నుండి ఒక శక్తివంతమైన ఐగుప్తీ నాయకుడుగా ఎలా రూపాంతరము చెందడం ప్రారంభించాడో తెలుపుతుంది. ఈ హెబ్రీ పడచువాడిని ముఖాముఖిగా కలుచుటకు **ఫరో** ఎదురు చూచాడు గనుక, ఆయన **యోసేపును పిలువనంపాడు. ఆ చెరసాల నుండి** (40:15) రాజభవనములోనికి ఆయనను **తీసుకొనిరావలెనని** ఫరో ఆజ్ఞలు ఇచ్చినప్పుడు ఈ యౌవనస్థుని యొక్క స్థితి త్వరగా మారిపోయింది.

దీనికి ముందు, ఒక సమస్య పరిష్కరించబడాలి: యోసేపు, ఒక హెబ్రీ బందీగా, రాజు సముఖమునకు తేబడుటకు అర్హునిగా లేదు. ఆయన తన జుట్టును గొరుగుకొనలేదు మరియు బహుశా దట్టమైన మరియు చింపిరి జుట్టుతో ఉండి ఉంటాడు. యోసేపు యొక్క తల జుట్టు కత్తిరించబడి ఉంటుంది, అలాగే తన గడ్డము కూడా, తద్వారా ఆయన ఐగుప్తీయునిగా కనబడి ఉంటాడు. ఐగుప్తు దేశములో కనుగొన్న గోడ చిత్రములను పరిశీలిస్తే ఐగుప్తీయులు సాధారణంగా పూర్తిగా గొరుగుకొనేవారుగా చిత్రీకరించబడ్డారు.[7] ఫరో ముందు ప్రత్యక్షమవ్వవలసిన వారు కూడా సరిగా వస్త్రధారణ చేయాలి, కాగా యోసేపు యొక్క వస్త్రములు నిస్సందేహంగా మురికిగా పీలికలుగా ఉండి ఉంటాయి. ప్రాచీన ప్రపంచంలో స్వతంత్రులుగా ఉన్న మనుష్యుల మధ్య కూడా, రాజుతో సమావేశమునకు సరియైన వస్త్రములను ధరించడం అనేది కేవలం ధనవంతులుకు మాత్రమే సాధ్యమైన విషయం. యోసేపు గడిచిన పదమూడు సంవత్సరములు ఒక బానిసగా మరియు ఐగుప్తులో ఒక బందీగా గడిపాడు గనుక, రాజు సముఖమునకు ప్రవేశించుటకు గాను ఆయనకు ఖచ్చితంగా సరియైన వస్త్రములు అయితే ఉండినవి కావు. ఆయనకు అట్టి వస్త్రములను అందించవలసినదిగా ఫరో ఆజ్ఞలు జారీ చేసి ఉంటాడు.

కాబట్టి, యోసేపు **క్షౌరము చేయించుకొని మంచి బట్టలు కట్టుకొని ఫరోయొద్దకు వచ్చెను.** వస్త్రములను మార్చుటకు ఆయనకు ఇయ్యబడిన ఈ అవకాశం యోసేపు యొక్క సామాజిక స్థితి మారుతుందనడానికి గురుతుగా ఉంది; ఆయన ఇకమీదట ఒక విద్వాంసునిగా లేదా కలలను విశదపరచగలిగే శకునగాండ్రిగా పరిగణించబడవలసి ఉంది.[8] అవసరమైన బాహ్య రూపాంతరము ముగిసియుండగా, యోసేపు రాజు యొక్క సముఖమునకు తేబడ్డాడు.

**వచనము 15. ఫరో యోసేపుతో, నేనొక కల కంటిని** అని చెప్పాడు (41:1 చూడండి). కల కనడం అనేది అసాధారణమైనదేమీ కాదు, కాని ఫరో యొక్క

విద్వాంసులు మరియు శకునగాండ్రలో ఏ ఒక్కరు కూడా ఈ కల **భావమును తెలుపగలవారు** లేరు, ఈ కలకు వాస్తవంగా రెండు భాగాలు ఉన్నాయి. యోసేపు **కలను** వినిన వెంటనే దాని **భావమును చెప్పగల** సామర్థ్యం ఉందని **చెప్పగా** ఆయన విన్నాడు. పానదాయకుల అధిపతికిని మరియు భక్ష్యకారుల అధిపతికిని వచ్చిన కలలకు భావమును వెంటనే ఇచ్చాడు. అయినను, తన మతిమరుపులో, యోసేపు తనకున్న కలల భావమును చెప్పగల సామర్థ్యమును దేవునినుండి పొందినట్లుగా చెప్పినట్లు పానదాయకుల అధిపతి ఫరోతో చెప్పడం మర్చిపోయాడు. ఈ విషయంలో యోసేపు సమస్త మహిమను దేవునికే ఇచ్చాడు (40:8).

**వచనము 16.** ఫరో యొక్క మాటలను **యోసేపు** వినిన వెంటనే, ఆయన అన్నాడు, **అది నావలన కాదు, దేవుడే ఫరోకు క్షేమకరమైన** [שָׁלוֹם, *shalom*, 'సమాధానార్థమైన'] **ఉత్తరమిచ్చునని ఫరోతో చెప్పెను.** వేరొక మాటలలో చెప్పాలంటే, కలవరపడుతున్న తన మనస్సుకు సమాధానాన్ని మరియు క్షేమాన్ని ఇచ్చునట్లు దేవుడే ఒక పరిష్కారమును ఇవ్వగల సమర్థుడని ఫరోకు యోసేపు నిశ్చయతను ఇచ్చాడు. NLT అనువాదంలో "దానికి అర్థమేమిటో దేవుడు చెప్పగలడు మరియు నిన్ను సరాళము చేయగలడు."

**వచనములు 17-24. ఫరో** తన కలలను **యోసేపుతో** చెప్పాడు, ఐగుప్తు యొక్క మాంత్రికులతో ఏవేవి ముఖ్య విషయాలైతే చెప్పాడో అవే విషయాలను మరలా చెప్పాడు (41:1-8 చూడండి). **అందమైనవియు మరియు బలిసినవియునైన ఆ ఏడు ఆవుల**ను గూర్చిన ఫరో యొక్క వివరణ (41:18) **వికారమై చిక్కిపోయిన** ఆ **ఏడు ఆవుల**కు (41:19a) సొష్టవంగా వైబేధ్యంగా ఉంది. ఇంకా, **పుష్టిగల మరియు మంచివైన యేడు వెన్నులు** కూడా (41:22) **తూర్పు గాలిచేత చెడిపోయిన యేడు పీల వెన్నుల**ను (41:23) అనుకరించినవిగా ఉన్నాయి. అదే విధంగా **వికారమై బక్కచిక్కిన ఆ ఆవులు మొదటి బలిసిన ఆవులను కూడా తిన్నవి** (41:20), మరియు **పీల వెన్నులు కూడా పుష్టిగల వెన్నులను** మ్రింగివేసినవి (41:24a).

యోసేపుకు ఫరో తన కలను చెప్పుండగా, చిక్కిపోయిన ఆవుల మరియు పీలయైన వెన్నుల అసహ్యపు ఆకారమును ఉద్ఘాటించాడు. నిజానికి, **వీటి అంత వికరమైనవి ఐగుప్తు దేశమందు ఎక్కడను నాకు కనబడలేదు** అని కూడా ఆయన అన్నాడు (41:19b). ఆ చిక్కిన ఆవులు బలిసిన ఆవులను ఎలా తిన్నాయో చెప్పిన తరువాత, **వాటి కడుపులో పడెను గాని అవి కడుపులో పడినట్టు కనబడలేదు** అని ఆయన వ్యాఖ్యానించాడు (41:21).

ఆఖరుగా, ఈ విషయములన్నిటిని ఆయన తన **శకునగాండ్రకు** చెప్పినట్లుగా, మరియు వారు కలవరభరితమైన ఆయన కలలను ఎవరు కూడా **తెలుపగలవారు** లేరని చెప్పాడు (41:24b). భవిష్యత్తును గూర్చి అరిష్టమైన కొన్ని హెచ్చరికలను చూశాడని ఫరో గ్రహించాడు. తన సొంత విధ్వంసకారులు మరియు శకునగాండ్రు ఆ

కలల భావమును తెలుపలేకపోయారు గనుక, ఆయన నిరాశపడిపోయాడు. సంతృప్తిగల ఒక భావమును తన కలలకు పొందుటకు ఆయన ఎంతటి వరకైనా వెళ్లుటకు సిద్ధంగా ఉన్నాడు—ఆఖరుకు చెరలో ఉన్న హెబ్రీ బానిసను కూడా అడుగుటకు వెనుకాడలేదు! యోసేపు చెప్పే భావమును అంగీకరించుటకు మరియు ఐగుప్తు మొత్తంలో ఆయనను రెండవ పైఅధికారిగా నియమించుటకు ఎందుకు ఒప్పుకున్నాడో ఈ నిరాశే చెప్తుంది. తన కలల భావమును ఆయన విన్నప్పుడు, ఐగుప్తును రక్షించుటకు దేవుడు పంపిన దైవిక సాధనము యోసేపు అని ఫరో నిజముగా నమ్మాడు.

## ఫరో కలల యొక్క భావము (41:25-32)

**[25]అందుకు యోసేపు–ఫరో కనిన కల ఒక్కటే. దేవుడు తాను చేయబోవుచున్నది ఫరోకు తెలియజేసెను. ఆ యేడు మంచి ఆవులు ఏడు సంవత్సరములు. [26]ఆ యేడు మంచి వెన్నులును ఏడు సంవత్సరములు. [27]కల ఒక్కటే. వాటి తరువాత, చిక్కిపోయి వికారమై పైకివచ్చిన యేడు ఆవులును ఏడు సంవత్సరములు; తూర్పు గాలిచేత చెడిపోయిన యేడు పీలవెన్నులు కరవుగల యేడు సంవత్సరములు. [28]నేను ఫరోతో చెప్పు మాట యిదే. దేవుడు తాను చేయబోవుచున్నది ఫరోకు చూపించెను. [29]ఇదిగో ఐగుప్తు దేశమందంతటను బహు సమృద్ధిగా పంట పండు ఏడు సంవత్సరములు వచ్చుచున్నవి. [30]మరియు కరవు గల యేడు సంవత్సరములు వాటి తరువాత వచ్చును; అప్పుడు ఐగుప్తు దేశమందు ఆ పంట సమృద్ధి యావత్తును మరువబడును, ఆ కరవు దేశమును పాడుచేయును. [31]దాని తరువాత కలుగు కరవుచేత దేశమందు ఆ పంట సమృద్ధి తెలియబడకపోవును; ఆ కరవు మిక్కిలి భారముగా నుండును. [32]ఈ కార్యము దేవునివలన నిర్ణయింపబడి యున్నది. ఇది దేవుడు శీఘ్రముగా జరిగించును. అందుచేతనే ఆ కల ఫరోకు రెట్టింపబడెను.**

**వచనము 25. ఫరో కలల యొక్క** వివరములను వినక ముందు, ఆ కలల భావము **దేవుని** నుండి వచ్చినది అని **యోసేపు** ఒప్పుకున్నాడు; కాని ఈ కథనము ఎక్కడా కూడా యోసేపు దేవుని యొక్క నడిపింపు కొరకో లేక ఆ కలల భావమును తెలుసుకొనుటకుగాను జ్ఞానము కొరకో ఆయనకు ప్రార్థించినట్లు ఎక్కడా చెప్పుటలేదు. లేదా సరియగు విశదమును గూర్చి యోసేపుకు పూర్వ ప్రత్యక్షత ఏమైనా కలిగినట్లుగా కూడా ఈ వాక్యము చెప్పుటలేదు. ఆ కలల ప్రాముఖ్యతను చెప్పుటలో యోసేపునకున్న త్వరితగతి స్పందనను గూర్చి వాక్యము చెప్తుంది. ఆ కలల యొక్క భావము **ఒక్కటే** అని అన్నాడు. ఎందుకంటే, **ఫరో** చూచినదంతయు దేవుడు **చేయబోవుదాని** గూర్చి చూచినదే.

**వచనము 26.** యోసేపు ఫరో యొక్క కలలను అలంకారప్రాయంగా

వివరించాడు, అంటే 40:9-19లో పానదాయకుల అధిపతి మరియు భక్ష్యకారుల అధిపతి విషయంలో ఆయన చేసినట్లుగానే. **ఏడు బలిసిన ఆవులు ఏడు సంవత్సరములను** సూచిస్తున్నవి, అలాగే **యేడు పుష్టిగల వెన్నులు కూడా; కలలు ఒకే కాలమును** సూచిస్తున్నవి.

**వచనము 27.** అదేవిధంగా, **వికారమై చిక్కిన ఆవులు** సాదృశ్యంగా **ఏడు సంవత్సరములను** సూచిస్తున్నవి, మరియు **తూర్పు గాలికి చెడిపోయి యెండినయేడు పీలిన వెన్నులు కరువుతో కూడుకున్న యేడు సంవత్సరములను** సూచిస్తున్నవి.

**వచనములు 28-31.** అప్పుడు యోసేపు **ఫరోతో** అన్నాడు, తన కలల ద్వారా **దేవుడు** రాజునకు **ఏమి చేయబోతున్నాడో** ప్రత్యక్షపరచాడు అని (41:28). మొదటిగా, **ఐగుప్తు దేశమందంతటను బహు సమృద్ధిగా పంటపండు యేడు సంవత్సరములు** వచ్చుచున్నవి (41:29), కాని ఈ సంవత్సరములను **కరవుగల యేడు సంవత్సరములు** వెంబడిస్తాయి. ఆ కరవు సమృద్ధితో నిండిన యేడు సంవత్సరముల జ్ఞాపకమును చెరిపివేస్తుంది ఎందుకంటే అది అంతటి వినాశానాత్మకంగా మరియు **మిక్కిలి భారముగా** ఉండును (41:30). నిజానికి, ఒక దినమందు ఆ దేశము అనుభవించిన **సమృద్ధి**, దాని తరువాత వచ్చే **భారమైన కరవు** వలన అసలు ఆ రోజులు నిజముగా అనుభావించామా అని అనుకొనే అంతగా మర్చిపోబడతాయి (41:31).

**వచనము 32.** ఆ భావమును ఇచ్చిన తరువాత, యోసేపు **ఫరోకు** ఆ కల **రెండు సార్లు వచ్చుటకు గల** నిజమైన కారణాన్ని ఇస్తున్నాడు: ఈ పునరావృతము అనునదిఈ **కార్యము దేవునివలన నిర్ణయింపబడి యున్నది** అని తెలుపునట్లు, మరియు ఆయన దానిని **శీఘ్రముగా జరిగించును** అని నిరూపిస్తుంది.

ఈ విశదము యొక్క క్రమములో,యోసేపు దేవునికి ఒక నోటిబూరగా (ప్రవక్తగా) ఫరోకు కలల భావమును చెప్పాడు. కొంత వరకు, ఆయన సొంత జీవితము ఐగుప్తును గూర్చి ఆయన చేసిన ప్రవచనమునకు విరుద్ధముగా ఉంది. ఆయన బానిసగా మరియు బందీగా అక్కడ ఉన్నప్పుడు తన సొంత కరవును అక్కడ అనుభవించాడు, అయినను తనకు వచ్చిన త్వరిత పదోన్నతి మరియు ఆశీర్వాదము చెరసాల జీవితము అనే ఎడారి నుండి ఆయనను పైకెత్తుతున్నాయి.[9]

కొందరు రచయితలు ఈ కథనము యొక్క చారిత్రిక ఖచ్చితత్వాన్ని విస్మరిస్తారు, అలాగే యేడు సంవత్సరాల సమృద్ధి తరువాత యేడు సంవత్సరాల కరవు వస్తుందనే విషయమును కూడా. ఏదేమైనా, ఐగుప్తు మరియు మెసొపొతామియా సాహిత్యములోని బహుళ ప్రస్తావనలు ప్రాచీన ప్రజలు ఎక్కువుగా భయపడే విధి యేడు సంవత్సరాల క్షామం ఎందుకంటే వారి ఆర్థిక స్థితి అంతయు ఎక్కువ శాతం వ్యవసాయంపైనే ఆధారపడి ఉంది. దీనికి విరుద్ధంగా,

యేడు సంవత్సరాల పంటల సమృద్ధిని ప్రజలు వారి దేవుళ్లు తమపై కురిపించగల అత్యంత శ్రేష్ఠమైన ఆశీర్వాదాలుగా పరిగణిస్తారు.

చరిత్ర కోణంలో చూస్తే, విందు మరియు కరవు అనునవి ఒకదాని వెంట ఒకటి రావడం అనేవి ప్రాచీన ప్రపంచంలో క్రొత్తేమీ కాదు. గిల్గామేష్ పురాణం మరియు యూగారిటిక్ సాహిత్యం యేడు సంవత్సరాల క్షామమును ప్రస్తావిస్తున్నాయి, మరియు ఐగుప్తు యొక్క చిత్రలిపి ఒకటి డ్జోసేర్ కాలంలో (క్రీ.పూ. 2600) యేడు సంవత్సరాల కరవు సమయంలో చేపట్టిన విపత్తు నివారక చర్యలను గూర్చి మాట్లాడుతుంది.[10] *Visions of Neferti* అనే ఒక ఐగుప్తీ సాధకము, Amenemhet I అనే రాజు కాలమునకు చెందినది (క్రీ.పూ. 1991-1962) అను ఒక దానిలో ఇటువంటి కరవే ఒకటి ప్రస్తావించబడింది.[11] యోసేపు ఫరో యొక్క కలలను విశదపరచాడనే విషయమును విమర్శకులు తిరస్కరించుటకు ఎట్టి కారణము లేదు, కాని దేవుడు—మన సృష్టికర్త మరియు సార్వభౌమ ప్రభువు—ప్రకృతి ద్వారాను మరియు అల్పులైన మానవుల ద్వారాను తన అంతిమ ఉద్దేశములను ఈ లోకములో నెరవేర్చుకొనుటకు వారిని ఉపయోగించుకోగలడు అనే దానిని సందేహించడం తప్పు.

## యోసేపు యొక్క తెలివైన ప్రణాళిక (41:33-36)

**[33]కాబట్టి ఫరో వివేక జ్ఞానములుగల ఒక మనుష్యుని చూచుకొని ఐగుప్తు దేశముమీద అతని నియమింపవలెను. [34]ఫరో అట్లు చేసి యీ దేశముపైన అధిపతులను నియమించి సమృద్ధిగా పంటపండు ఏడు సంవత్సరములలో ఐగుప్తు దేశమందంతటను అయిదవ భాగము తీసికొనవలెను. [35]రాబోవు ఈ మంచి సంవత్సరములలో దొరుకు ఆహారమంతయు సమకూర్చి ఆ ధాన్యము ఫరో చేతికప్పగించి ఆయా పట్టణములలో ఆహారమునకై భద్రము చేయవలెను. [36]కరవుచేత ఈ దేశము నశించిపోకుండ ఆ ఆహారము ఐగుప్తుదేశములో రాబోవు కరవు సంవత్సరములు ఏడింటికి ఈ దేశమందు సంగ్రహముగా నుండునని ఫరోతో చెప్పెను.**

**వచనము 33.** కొన్ని దినములు సమృద్ధి కలిగి వెంటనే కరవు వచ్చునని ప్రవచన రూపముగా చెప్పిన తన భావముతో తన మాటలను ముగించకుండా యోసేపు రాజు యొక్క మూల విన్నపమును కొంచెం దాటి వెళ్లి ఆయనకు కొంత సలహాలను కూడా ఇస్తున్నాడు. **ఫరో వెంటనే** వేగంగా మరియు నిర్ణయాత్మకంగా, రాబోవుచున్న సంఘటనలను గూర్చి చేయబడిన దైవిక హెచ్చరికల నేపథ్యంలో, కొన్ని చర్యలు తీసుకోవాలని రాజును యోసేపు బ్రతిమాలాడు.

రాజు **వివేక జ్ఞానములుగల** [యుక్తిగల] **ఒక మనుష్యుని చూచుకొని ఐగుప్తు**

**దేశముమీద అతని నియమింపవలెను** అని చెప్పబడ్డాడు. ఈ లక్షణములు ఉన్నవారు ఒక్కరు కూడా ఆయనతో లేరని ఇటీవలె రాజు గమనించాడు; కాబట్టి, కొంత మాయాజాలంతో యోసేపు ఐగుప్తుకు చెందిన విద్వాంసకారులను మరియు తాంత్రికులను నిష్క్రమింపజేస్తూ, ఆ స్థితిని ఆయనే చేరుకొనేలా ఏర్పాటు చేస్తున్నాడు.

**వచనము 34. దీనికి తోడు, ఫరో అట్లు చేసి [ఆ] దేశముపైన అధిపతులను నియమించి సమృద్ధిగా పంటపండు ఏడు సంవత్సరములలో ఐగుప్తు దేశమందంతటను అయిదవ భాగము తీసికొనవలెను** అని ఆజ్ఞాపించి ఆ అధిపతులకు ఆ బాధ్యత అప్పగించవలసినదిగా రాజుకు యోసేపు సలహా ఇచ్చాడు. అంటే ఇక్కడ రాజు జాతీయ గిడ్డంగుల వ్యవస్థ ఒకదానిని స్థాపించి తన సంస్థానము అంతటిలో విస్తృతమైన ఒక కార్మిక వలయమును ఏర్పాటు చేసి తన ఆజ్ఞ ప్రకారము జరుగులాగున తగు చర్యలు తీసుకోవలసి ఉన్నాడు. ఈ పని సులువైనది కాదు ఎందుకంటే అట్టి ఒక అర్థంతర ప్రణాళికకు ఫరోకు ఉన్న ఒకే ఆధారం ఆ హెబ్రీ బానిస/బందీ చెప్పిన మాటలు మాత్రమే. ఆ ప్రణాళిక విశ్వాసమును ఎదురు చూస్తుంది! టన్నుల కొద్దీ ధాన్యమును కార్మికులు ఒక ప్రక్కన భద్రపరచి అదృశ్యకముగా ఉన్న ఆ భవిష్యత్తులో ఏడేండ్ల కరవునుండి కాపాడులాగున చేయాలి.

**వచనము 35.** తన సలహాలను ఇంకా కొనసాగిస్తూ, ఆ నియమితులైన అధిపతులు రాబోవు ఆ **మంచి సంవత్సరములలో దొరుకు ఆహారమంతయు సమకూర్చాలి** అని యోసేపు అంటున్నాడు. ఇంకా వారు **ఆ ధాన్యమును ఫరో చేతికప్పగించి ఆయా పట్టణములలో ఆహారమునకై భద్రము చేయవలసి** ఉన్నారు. మరియు దానిని **భద్రము చేయుటకు**నమ్మకమైన అధిపతులు కూడా నియమింపబడాలి అని యోసేపు అన్నాడు.

**వచనము 36.** ఇది జరిగిన తరువాత, వారు భద్రపరచిన **ఆ ఆహారము ఐగుప్తుదేశములో రాబోవు కరవు సంవత్సరములు ఏడింటికి ఈ దేశమందు సంగ్రహముగా ఉంటుంది** అని అన్నాడు. **కరవుచేత ఈ దేశము నశించిపోకుండ** ఉండులాగున ఈ జాగ్రత్తలు అన్నియు తీసుకొనబడవలసి ఉన్నాయి.

బాధించబడి మరియు మరువబడి కాలమునకు ఒక దశాబ్దమునకు పైగానే సమయము గడిచిన తరువాత, యోసేపు మంచి దుస్తులను ధరించుకొని ఐగుప్తు రాజు సముఖమందు ఒక విన్నపమును అడగబడినవాడై ఆయన ముందు నిలుచున్నాడు. సమస్త మహిమ దేవునికే ఇస్తూ, కలవరపరిచిన ఫరో యొక్క కలల భావమును యోసేపు ఆయనకు తెలిపి రాబోవు సమృద్ధికరమైన సంవత్సరములలో భద్రపరచే మిగుల ఉత్పత్తులను ప్రవచించబడిన ఏడు సంవత్సరముల కరువు సంవత్సరములకు ఉపయోగించులాగున ఒక నిర్వాహణ ప్రణాళికను కూడా ఇచ్చాడు. ఆ ప్రణాళిక యొక్క జ్ఞానము ఫరోను ఆకట్టుకొంది,

మరియు యోసేపు తన జీవితములోని తరువాతి దశకు తీసుకొనిపోబడుతున్నాడు.

## ఫరో నుండి యోసేపు పొందిన బహుమానము (41:37-45)

**[37]ఆ మాట ఫరోదృష్టికిని అతని సమస్త సేవకుల దృష్టికిని యుక్తమైయుండెను గనుక [38]అతడు తన సేవకులను చూచి–ఇతనివలె దేవుని ఆత్మగల మనుష్యుని కనుగొనగలమా అని యనెను. [39]మరియు ఫరో–దేవుడు ఇదంతయు నీకు తెలియపరచెను గనుక నీవలె వివేకజ్ఞానములు గలవారెవరును లేరు. [40]నీవు నా యింటికి అధికారివై యుండవలెను, నా ప్రజలందరు నీకు విధేయులై యుందురు; సింహాసన విషయములో మాత్రమే నేను నీకంటే పైవాడనై యుందునని యోసేపుతో చెప్పెను. [41]మరియు ఫరో – చూడుము, ఐగుప్తు దేశమంతటి మీద నిన్ను నియమించి యున్నానని యోసేపుతో చెప్పెను [42]మరియు ఫరో తన చేతినున్న తన ఉంగరము తీసి యోసేపు చేతిని పెట్టి, సన్నపు నారబట్టలు అతనికి తొడిగించి, అతని మెడకు బంగారు గొలుసు వేసి [43]తన రెండవ రథముమీద అతని నెక్కించెను. అప్పుడు–వందనము చేయుడని అతని ముందర జనులు కేకలువేసిరి. అట్లు ఐగుప్తు దేశమంతటిమీద అతని నియమించెను. [44]మరియు ఫరో యోసేపుతో– ఫరోను నేనే; అయినను నీ సెలవు లేక ఐగుప్తు దేశమందంతట ఏ మనుష్యుడును తన చేతినైనను కాలినైనను ఎత్తకూడదని చెప్పెను. [45]మరియు ఫరో యోసేపునకు జప్నత్పనేహు అను పేరు పెట్టి, అతనికి ఓనుయొక్క యాజకుడైన పోతీఫెర కుమార్తెయగు అసెనతు నిచ్చి పెండ్లి చేసెను.**

**వచనము 37.** యోసేపు త్వరితగతిన ఇచ్చిన ఆ **ప్రతిపాదన**, కొంతమట్టుకు ఆ భావము కొంత విచారకరమైన విషయమును తెలిపినప్పటికీ కూడా,**ఫరోదృష్టికిని అతని సమస్త సేవకుల దృష్టికిని యుక్తమైయుండెను.** ఫరో తానె ఆ కలలను స్వతహాగా ఒక విపత్తుగా పరిగణించాడు, కాని యోసేపు కేవలము ప్రవచించడముతో ఆగిపోకుండా రాబోవుతున్న ఆ విపత్తునుండి తప్పించుకొనుటకు ఒక ప్రణాళికను సూచించాడు.

**వచనము 38. ఇతనివలె దేవుని ఆత్మగల మనుష్యుని కనుగొనగలమా** అని **ఫరో తన దాసులను** సవాలు చేస్తున్నాడు. తన ప్రశ్న యొక్క అర్థము వాస్తవానికి ప్రతికూలమైనదే. ఒక రకంగా, “క్లిష్టమైన ఈ సమయములో నా విధ్వంసకారులు మరియు తాంత్రికులు నాకు సహాయపడలేదు, మరియు భవిష్యత్తును సహితము గురించి ముందుగానే చెప్పగల దైవికమైన ఆత్మకలిగిన ఇటువంటి మరొక మనిషిని మనం కనుగొనలేము!” అని ఆయన అంటున్నాడు. దేవుని నుండి వచ్చిన కలను రాజ భవనములో ఉండే మాంత్రికులు విశదపరచలేని మరొక సంఘటన

దానియేలు 5:5-16లో చూడగలము, అక్కడ కూడా కల భావమును చెప్పుటకు దేవుని మనిషి ఒకడు తెబడ్డాడు.

**వచనములు 39, 40. దేవుడు ఇదంతయు నీకు తెలియపరచెను గనుక నీవలె వివేకజ్ఞానములు గలవారెవరును లేరు** అని **యోసేపును** ఉద్దేశించి **ఫరో** మాట్లాడుతూ అంటున్నాడు. యోసేపులో ఉన్న విశిష్టమైన సామర్థ్యాలకు రాజు మాటలతో ఒప్పుకోలు చేస్తున్నాడు. ఇది తరువాత రాజు ఆశ్చర్యమైన ఒక ప్రకటన చేశాడు: **నీవు నా యింటికి అధికారిపై యుండవలెను, నా ప్రజలందరు నీకు విధేయులై**[12] **యుందురు; సింహాసన విషయములో మాత్రమే నేను నీకంటే పైవాడనై యుందును.** ఈ వాక్యము యొక్క ప్రాముఖ్యతను మనం తక్కువచేసి మాట్లాడలేము: యోసేపు పోతీఫరు కుటుంబము అంతటిపై (39:4), చెరసాలపై (39:22, 23; 40:3, 4) అధికారిగా ఉంచబడ్డాడు, మరియు ఇప్పుడు ఫరో యొక్క ఇంటి అంతటిపైనా అధికారిగా నియమించబడబోతున్నాడు (41:40). ఆ దినము మొదలు, "సింహాసనము"పై కూర్చొనే ఫరో ఐగుప్తులో యోసేపు కంటే "ఎక్కువ స్థానంలో ఉండే" ఏకైక వ్యక్తి అవుతాడు. యోసేపుకు గౌరవప్రదమైన గొప్ప సమయము వచ్చింది.

ఫరోచేత అట్టి గొప్ప గౌరవప్రదమైన స్థానమునకు హెచ్చింపబడటం అనునది ఏ వ్యక్తికైనా ఊహించలేని ఆలోచనే, కాని యోసేపు తన "యిల్లు" (בַּיִת, *bayith*) అంతటికి పైన అధిపతిగా ఉంటాడు అని రాజు చెప్పాడు. *Bayith* అనే పదము ఎక్కువగా "రాజభవనము" అని చెప్పబడుతుంది, అంటే రాజు యొక్క "ఆస్థానము"ను కూడా ఇది సూచిస్తుంది. ఇదే ఒకవేళ నిజమైతే, యోసేపు ఒక మంత్రి పదవికి హెచ్చించబడి ఉంటాడు. ఆ హోదాలో, ఆయన ఆ రాజభవనము మరియు ఐగుప్తు దేశపు అన్ని వ్యవహారాల పైనా అధిపతిగా ఉంటాడు. ఇంకా, ప్రతివిధమైన అధికారిక దస్తావేజు ఆయన యొక్క ముద్రను కలిగి ఉండాలి, మరియు ప్రతి ప్రభుత్వ అధికారి నేరుగా ఆయన ఆధీనము క్రిందనే ఉంటాడు. మంత్రిగా, యోసేపు వాస్తవంగా ఫరో పేరిట పరిపాలిస్తాడు మరియు ఆయన లేనప్పుడల్లా ఆయన స్థానంలో పని చేస్తాడు.[13]

**వచనము 41. ఫరో** ఇంకా **యోసేపుతో, "చూడుము, ఐగుప్తు దేశమంతటి మీద నిన్ను నియమించి యున్నానని"** చెప్పాడు. యోసేపు అధికారికంగా నిర్వర్తించవలసిన పనులు తరువాత అనగా ఆయన తన్నుతాను తన సహోదరులకు ప్రత్యక్షపరచుకొని దేవుడు ఆయనను "[ఫరో] యింటివారందరికి ప్రభువుగాను [אָדוֹן, *'adon*] ఐగుప్తు దేశమంతటిమీద ఏలికగాను [מֹשֵׁל, *moshel*] నియమించెను" అని చెప్పినప్పుడు స్పష్టమయ్యాయి (45:8; 45:26; కీర్తన. 105:21

చూడండి). తన ఉద్యోగమును మరియు అధికారమును గూర్చిన ఈ వివరణ నేరుగా ఐగుప్తు యొక్క మంత్రి పదవిని చూపుతుంది.[14]

**వచనము 42. ఫరో తన చేతినున్న తన ఉంగరము తీసి యోసేపు చేతికి పెట్టి**నప్పుడు యోసేపు యొక్క నూతన స్థితికున్న ప్రాముఖ్యత మరింత స్పష్టమౌతుంది. ఆ చేతినున్న ఉంగరము ఈ పడుచువాడైన హెబ్రీ బానిసకు ఇవ్వడం గమనించదగినది ఎందుకంటే అది ఐగుప్తీ బిరుదు అయిన "రాజరిక ముద్ర కలిగినవాడు" అనే బిరుదు కలిగి ఉన్నాడని సూచిస్తుంది. ప్రధానంగా, యోసేపుకు రాజరికమైన అధికారమును ఇస్తున్నట్లుగా ఇది తెలుపుతుంది. ఈ ఉంగరమును ఉపయోగించుట ద్వారా, రాజు పేరిట ఏ దస్తావేజునైనా అధీకృతము చేయవచ్చు (1 రాజులు 21:8; ఎస్తేరు 3:10, 12; 8:8 చూడండి) మరియు ఐగుప్తులో తనకొరకు ఉండే వ్యక్తిగత అవసరతలను కూడా తీర్చుకొనవచ్చు. ఈ ఉంగరమును జ్ఞానయుక్తముగా ఉపయోగించుటకు, ముఖ్యంగా రాబోవుచున్న ఆ యేడు సంవత్సరముల కరవు కాలము కొరకైన తగిన ఏర్పాట్లు చేసే విషయంలో ఐగుప్తీ సంపదను వెచ్చించుటకు ఆయనకు అధికారమును అప్పగించిన నేపథ్యంలో, ఫరో యోసేపును గట్టిగా నమ్మాడు.

దీనికి తోడు, ఫరో **సన్నపు నారబట్టలు అతనికి తొడిగించి, అతని మెడకు బంగారు గొలుసు వేసి**సన్మానించాడు (దానియేలు 5:7, 16, 29 చూడండి). "సన్నపునార" అను పదమునకు ఇక్కడ ప్రయోగించబడిన పదము שֵׁשׁ (*shesh*), ఇది శ్రేష్ఠమైన సన్నపునార బట్టలను సూచించే ఐగుప్తీ పరిభాష నుండి సంగ్రహించబడిన పదము.[15] ప్రాచీన ఐగుప్తులో, ఈ బట్టతో చేయబడిన దుస్తులను రాజ దర్బారులోని అధికారులు ధరించేవారు. వందల సంవత్సరముల తరువాత, యూదులలో యాజకుల యొక్క అంగీలు కూడా ఇదే నారబట్టతో చేయబడినవి (నిర్గమ. 39:27). మెడ చుట్టూ బంగారపు గొలుసును (మెడ పట్టీ) చేయించడం అనేది ఐగుప్తు రాజులు తమ దాసులను ఉన్నతమైన పురస్కారములతో అభినందించేటప్పుడు చేసేవారు. ఇట్టి దృశ్యాలు ప్రాచీన ఐగుప్తులోని సమాధులలో గోడలపై వేసే చిత్రలిపిలలో కనుగొనవచ్చు, మరియు వీటిలో చాలా వాటిని నేటికి కూడా చూడగలం.[16]

**వచనము 43.** యోసేపుపై గొప్ప గౌరవమును ఉంచి సన్మానించుటకు ఫరోకు ఉన్న తదుపరి దశ **తన రెండవ రథముమీద అతని నెక్కించడం** (1 రాజులు 1:32-40; ఎస్తేరు 6:6-11 చూడండి). ఈ విధంగా, తన క్రొత్త మంత్రి నిజముగానే తనకంటే రెండవ స్థానంలో ఉండువాడు అని బహిరంగంగా వెల్లడిచేశాడు. యోసేపునకు తగిన మర్యాదను ఇవ్వవలసినదిగా రాజు **ఆయన ముందు వందనము చేయుడి** అని చెప్పుట ద్వారా ఖచ్చితము చేశాడు.

ఈ ప్రకటనతో, ఫరో యోసేపును **ఐగుప్తు దేశమంతటిమీద నియమించెను.** కొందరు విమర్శకులు ఐగుప్తులో ఫరో అంతటివాడు ఒక సెమైట్ (హెబ్రీయుడి)ని,

ఒక పరదేశిని అట్టి గొప్ప ఉన్నతమైన స్థానంలో ఉంచడం అనేది నమ్మలేని విషయంగా వాదిస్తారు. ఈ విధమైన పదోన్నతి హిక్సోల రాజకుటుంబ కాలంలో (క్రీ.పూ. 1720-1550) అసాధారణమైన విషయం ఏమి కాదు, ఎందుకంటే ఈ నాయకులు కొన్నిసార్లు సెమైట్ లను ఉన్నత స్థానములలో నియమించారు.[17] దేవుని ఏర్పాటులో, ఫరో యోసేపును అధికారమునకు అట్టి అనుకూలమైన సమయములో ఉంచడమనేది సాధ్యపడే విషయమే. యోసేపు కాలములో ఐగుప్తులో ఉన్న సామాజిక మరియు రాజకీయ పరిస్థితులకు అతీతంగా, అది ఏ కాలమైనా కావచ్చు, ఈ సంఘటనలను మనము పరిశుద్ధ గ్రంథములో నమోదు చేయబడిన విధంగా అంగీకరించవలసినదే.

**వచనము 44. ఫరో యోసేపు**ను సన్మానించడం కొనసాగిస్తూ, **ఫరోను నేనే; అయినను నీ సెలవు లేక ఐగుప్తు దేశమందంతటా ఏ మనుష్యుడును తన చేతినైనను కాలినైనను ఎత్తకూడదు** అని అంటున్నాడు. "చేతినైనను కాలినైనను ఎత్తకూడదు" అనే పదసమూహము ఒక అలంకారము, మరియు యోసేపు అధికారము లేకుండా ఐగుప్తులో ఏ ఒక్కరు కూడా ముఖ్యమైన పని ఏదియు చేయకూడదు అని దీని అర్థము. ఫరో యోసేపు క్రింద మరికొంత మంది అధికారులను నియమిస్తాడు, మరియు రక్షణ కొరకైన తమ కార్యాచరణను రచిస్తుండగా వారందరూ కలిసి ఫరోకు ప్రాతినిధ్యం వహిస్తారు. సమృద్ధి కలిగిన యేడు సంవత్సరముల కాలములో ధాన్యములోని ఐదవ వంతును సేకరించి భద్రపరచుటకు వారు సౌకర్యం కలిగిస్తారు (41:34), మరియు దాచి ఉంచబడే ఈ ధాన్యము కరవు వచ్చే ఆ యేడు సంవత్సరముల కాలములో సరఫరా చేయబడేటట్లు తగిన చర్యలు కూడా తీసుకుంటారు (41:35, 36). ఇదంతయు కూడా నేరుగా యోసేపు ఆధీనము క్రిందనే జరుగుతుంది. ఆయన వాస్తవంగా ఫరోకు కుడిచేయిగా ఉంటాడు.

**వచనము 45. ఫరో యోసేపు**ను ఐగుప్తీయునిగా మార్చే ప్రయత్నాలు మరియు లాంఛనంగా తన క్రొత్త పదవిలోనికి ఆయనను తెచ్చే ప్రయత్నాలు ఇంకా కొనసాగిస్తూనే ఉన్నాడు, ఆయన యోసేపుకు ఒక ఐగుప్తీ పేరును ఇచ్చాడు: **జప్నత్పనేహు.**[18] హిక్సోల రాజకుటుంబము కాలములో సిరియా మరియు పాలస్తీనా నుండి వచ్చిన పరదేశులకు క్రొత్తవైన ఐగుప్తీ పేరులు ఇవ్వడం అనేది సదరు రాజ్యముల గ్రంథాలలో ప్రస్తావించబడి ఉన్నాయి. అయినప్పటికీ, ప్రాచీనమైన ఈ ఐగుప్తీ బిరుదును అనువదించడంలో అనిశ్చితి నెలకొంది. ప్రతిపాదించబడిన అనేక అనువాదాలలో, ఒక మోస్తరు తగినవి ఏమనగా "దేవుడు మాట్లాడతాడు మరియు జీవిస్తాడు," "దేవుడు చెప్పాడు: ఆయన జీవిస్తాడు" అని మరియు "ఈ దేశమునకు పోషణ ఈ జీవముగల వాడివలననే" అని అర్థం కావచ్చు.[19] మొదటిది అత్యంత సమీపమైనది, ఎందుకంటే యోసేపు యొక్క "దేవుడు"[20] జీవించుచున్నాడనియు మరియు రాబోవుచున్న ఆ కరువును

తప్పించుకొనుటకు ముందుగా చేయవలసిన దానిని నిజముగా ఆయన యోసేపునకు బయలుపరచాదనియు ఫరో నిశ్చయముగా నమ్మాడు.

క్రొత్త పేరుతో పాటు, రాజు యోసేపుకు **ఒక భార్యను ఇచ్చాడు: ఓనుయొక్క యాజకుడైన పోతీఫెర కుమార్తెయగు అసెనతు.** సౌందర్యమైన తన మంత్రికి ఒక భార్య అవసరమై ఉందని ఫరోకు తెలుసును; కాబట్టి యోసేపు పదోన్నతి యొక్క మూలరాయి ఏమంటే ఈ యౌవన, బహుశా అందమైన, స్త్రీని ఆయనకు ఇవ్వడమే. ఆమె పేరు, "అసెనతు," అనేది ఐగుప్తులో ఉన్న ప్రతి యాజకుడు తన కుమార్తెకు ఇవ్వాలనుకొనే పేరు. ఇది బహుశా "ఆమె [దేవతయైన] నీటుకు చెందినది"[21] అనే అర్థాన్నిస్తుంది. "పోతీఫెర" అనగా "రే [సూర్యదేవుడు] దయచేసినవాడు"[22] అని అర్థము. ప్రాచీన కాలములో, నేటి కైరో అను దేశమునకు షుమారు పది మైళ్ల దూరాన ఈశాన్యంలో ఉన్న ఓను[23] అనే పట్టణము, సూర్యదేవునికి ఐగుప్తీయులు కట్టిన అతి ప్రాముఖ్యమైన దేవాలయాలలో ప్రసిద్ధమైనది. తరువాతి కాలంలో, బబులోనుకు చెందిన నెబుకద్నెజరుచే ఈ దేవాలయము నాశనము అవుతుందని యిర్మీయా ప్రవచించాడు. ఆయన ఈ పట్టణపు శిలాఫలకములను ప్రస్తావిస్తూ దానికున్న హెబ్రీ పదమును ఉపయోగించాడు: "బేత్-షెమేష్" ("సూర్యదేవుని యిల్లు"), దీనిని NASB అనువాదము యిర్మీయా 43:13లో "Heliopolis" అని అనువదిస్తుంది. ఓనుకు యాజకుడుగా పోతీఫెర బహుశా ఐగుప్తులోని సంపన్నమైన మరియు ప్రసిద్ధిగాంచిన కుటుంబములలో ఒకదానికి చెందినవాడై ఉంటాడు. ఫరో యొక్క ఆశీర్వాదము మరియు అధికారముతో అలాగే పలుకుబడి కలిగిన ఒక మామతో, **ఐగుప్తు దేశములో వెళ్లుచుండగాయోసేపు**కు అదృష్టకరమైన ఒక నూతన ఆరంభం లభించింది.

## సమృద్ధియైన ఏడు సంవత్సరములలో యోసేపు యొక్క సిద్ధపాటు (41:46-49)

**46యోసేపు బయలుదేరి ఐగుప్తు దేశమందంతట సంచరించెను. యోసేపు ఐగుప్తు రాజైన ఫరో యెదుట నిలిచినప్పుడు ముప్పది సంవత్సరములవాడై యుండెను. అప్పుడు యోసేపు ఫరో యెదుటనుండి వెళ్లి ఐగుప్తు దేశమందంతట సంచారము చేసెను.**

**47సమృద్ధిగా పంటపండిన యేడు సంవత్సరములలో భూమి బహు విరివిగా పండెను. 48ఐగుప్తు దేశమందున్న యేడు సంవత్సరముల ఆహారమంతయు అతడు సమకూర్చి, ఆయా పట్టణములలో దాని నిలువచేసెను. ఏ పట్టణము చుట్టునుండు పొలముయొక్క ధాన్యము ఆ పట్టణమందే నిలువచేసెను. 49యోసేపు సముద్రపు**

**ఇసుకవలె అతి విస్తారముగా ధాన్యము పోగుచేసెను. కొలుచుట అసాధ్య మాయెను గనుక కొలుచుట మానివేసెను.**

**వచనము 46.** యోసేపు 37:2లో పదిహేడు సంవత్సరాల వయస్సుగలవాడై తన సహోదరులకు చాలా కోపం పుట్టించేవాడిగా ఉన్నాడు. తరువాతి పదమూడు సంవత్సరాలు ఒక బానిసగాను, తరువాత ఒక ఖైదీగాను గడిపెను. ఈ సమయానికి భౌతికంగాను, మానసికంగాను పరిపక్వత చెందియున్నాడు. **ముప్పై సంవత్సరాల** కాలములో పీడకలలాంటి శ్రమలు మరియు నిరాశ ముగించబడినవి. దేవుని సంకల్పము చొప్పున, **ఐగుప్తులో** అతడు ఎంతో ఘనత పొంది, **ఫరో ఎదుట** నిలువబడి, అతని రాజ్యములో ఉన్నతాధికారిగా నియమింపబడెను. ఆ తరువాత తనకప్పగింపబడిన విధులను ప్రారంభించుటకు నిమిత్తము **యోసేపు ఫరో ఎదుట నుండి వెళ్లి ఐగుప్తు దేశమంతయు సంచరించెను.**

**వచనము 47.** యోసేపు ఫరో యొక్క కలకు భావము తెలిపిన కొన్ని రోజులకే, దాని నెరవేర్పు ప్రారంభమాయెను. **సమృద్ధిగా పండిన ఏడు సంవత్సరాలలో భూమి** బహు విరివిగా **పండెను.**

**వచనములు 48, 49.** రాజ్యపు ఉన్నతాధికారియైన యోసేపు **ఐగుప్తు దేశామందంతటా** ఉన్న **పట్టణములన్నిటిలో** పనివారిని విస్తారముగా పండిన ధాన్యమును నిల్వ చేయుటకు కొట్లు కట్టమని ఆజ్ఞాపించెను. పంట పండినప్పుడు **ఏడు సంవత్సరములలో పండిన ధాన్యములో** ఐదవ భాగమును (41:34) ఆయా పట్టాణముల **చుట్టునుండు పొలముల నుండి సేకరించి** సముద్రపు ఇసుకవలె అతివిస్తారముగా నిల్వచేసెను.[24] నిజానికి, ఐగుప్తీయ అధికారులు సహితము విస్తారముగా సేకరించబడిన ధాన్యమును చూసి ఆశ్చర్యపడిరి. కొంత కాలానికి, **ఆ ధాన్యము కొలుచుట అసాధ్యమైనది కనుక కొలుచుట మానిరి.**

## ఐగుప్తులో యోసేపు యొక్క సంతానము (41:50-52)

**[50]కరవు సంవత్సరములు రాకమునుపు యోసేపుకిద్దరు కుమారులు పుట్టిరి. ఓనుయొక్క యాజకుడైన పోతీఫెర కుమార్తెయగు ఆసెనతు అతనికి వారిని కనెను. [51]అప్పుడు యోసేపు-దేవుడు నా సమస్త బాధను నా తండ్రియింటి వారినందరిని నేను మరచి పోవునట్లు చేసెనని చెప్పి తన జ్యేష్ఠకుమారునికి మనష్షే అను పేరు పెట్టెను. [52]తరువాత అతడు-నాకు బాధ కలిగిన దేశమందు దేవుడు నన్ను అభివృద్ధి పొందించెనని చెప్పి, రెండవవానికి ఎఫ్రాయిము అను పేరు పెట్టెను.**

**వచనము 50. కరువు వచ్చుటకు ముందు** ఏడు సంవత్సరములు ఐగుప్తు దేశమంతయు ఫలబరితముగా ఉండెను. యోసేపు కుడా ఫలించెను: **ఓను యాజకుడైన పోతీఫెర యొక్క కుమార్తెయగు ఆసెనతు ద్వారా అతడికి ఇద్దరు**

**కుమారులు కలిగిరి.** ప్రాచీన కాలములో, పిల్లలు పుట్టుట మరియు పంటలు పండుట అనేది దేవుని యొక్క ఆశీర్వాదమునకు గుర్తుగా అర్థము చేసుకొనేవారు (ద్వితీ. 28:4).

**వచనము 51.** ఒక స్త్రీ తన తాత్పర్యమును బట్టి లేక ఒక సంఘటనను గూర్చిన భావమును బట్టి తన బిడ్డకు పేరు పెట్టుట సహజమైనదే (4:1, 25; 29:32-35; 30:6, 8, 11, 13, 18, 20, 24; 35:18; నిర్గమ. 2:10; 1 సమూ. 1:20). కానీ, అసేనతు పేర్లు పెట్టలేదు; కానీ, యోసేపే అంతా వ్యతిరేక దశలో వెళ్తున్న కొత్త దేశములో తన అనుభావాలన్నిటినీ ఆధారం చేసుకొని పేర్లు పెట్టెను.

ఐగుప్తు దేశము ఇంచుమించు ఏడు సంవత్సరాలు సమృద్ధిని అనుభవించెను, ఇప్పుడు కరువు సంవత్సరములు వచ్చుచున్నవి. దానికి విరుద్ధముగా, యోసేపు అనేక సంవత్సరాల కరువును మరియు ఒక బానిసగాను ఒక ఖైదీగా గడిపెను కానీ ఇప్పుడు సకల సమృద్ధి మరియు సంపదను కలిగిన జీవితాన్ని గడుపుచుండెను. ఐగుప్తు పేరునకు బదులు, అతడు తన జ్యేష్ట కుమారునికి **మనష్షే** ("మరచుట") అనే హెబ్రీ పేరు పెట్టెను; దీనిని **వివరిస్తూ నా సమస్త బాధను నా తండ్రి ఇంటి వారినందరినీ నేను మరచిపోవునట్లు దేవుడు చేసెను** అనెను. ఈ మాట ద్వారా అతడు తనను ఒక బానిసగా తన సహోదరులు అమ్మివేయుట ద్వారా కలిగే ఆ బాధనంతటిని అతడు మనస్సున ఉంచుకొనుట లేదు అనే భావము తెలియుచున్నది. దేవుడు అతనిని బానిసత్వము నుండి ఒక గొప్ప స్థానములోనికి తీసుకొని వచ్చెను; అంతేకాక అధికారము, సంపద, బాధ్యత మరియు అతనికి ఇద్దరు కుమారులను కనిన అందమైన భార్యను అనుగ్రహించెను.

**వచనము 52.** యోసేపునకు **రెండవ** కుమారునికి **ఎఫ్రాయీము అని పేరు పెట్టెను.** యోసేపు మరలా "నేరవేర్పు"ను గూర్చిన ఆలోచనను తెలిపెను. ఈ పేరునకు కుడా ఒక కారణముగా, **దేవుడు నాకు బాధ కలిగిన దేశమున నన్ను అభివృద్ధి పొందించెను** అని తెలిపెను.

## ఏడేండ్ల కరువు కాలములో యోసేపు యొక్క సిద్ధపాటు (41:53-57)

**[53]ఐగుప్తు దేశమందు సమృద్ధిగా పంటపండిన సంవత్సరములు గడచిన తరువాత [54]యోసేపు చెప్పిన ప్రకారము ఏడు కరవు సంవత్సరములు ఆరంభమాయెను గాని ఐగుప్తు దేశమందంతటను ఆహారముండెను. [55]ఐగుప్తు దేశమందంతటను కరవు వచ్చి నప్పుడు ఆ దేశస్థులు ఆహారము కోసము ఫరోతో మొరపెట్టుకొనిరి, అప్పుడు ఫరో-మీరు యోసేపునొద్దకు వెళ్లి అతడు మీతో చెప్పునట్లు చేయుడని ఐగుప్తీయులందరితో చెప్పెను. [56]కరవు ఆ దేశమందంతటను ఉండెను గనుక యోసేపు కొట్లన్నియు విప్పించి ఐగుప్తీయులకు ధాన్యమమ్మకము**

**చేసెను. ఐగుప్తు దేశమందు ఆ కరవు భారముగా ఉండెను; [57]మరియు ఆ కరవు ప్రతి దేశమందు భారమైనందున సమస్త దేశస్థులు యోసేపునొద్ద ధాన్యము కొనుటకు ఐగుప్తునకు వచ్చిరి.**

**వచనములు 53, 54.** ఆ రీతిగా రోజులు గడువగా, **యోసేపు** ముందుగా తెలియజేసిన రీతిగా, **ఐగుప్తు** ఆనందించిన **సమృద్ధియైన ఏడు సంవత్సరాలు ముగింపునకు వచ్చాయి.** అప్పుడు **ఏడు సంవత్సరముల కరువు ప్రారంభామాయెను.** ఆ కరువు ఐగుప్తునకు మాత్రమె కాక చుట్టూ ప్రక్కల **ప్రాంతాలన్నిటికీ** వ్యాపించెను; కానీ, **ఐగుప్తులో ఆహారము సమృద్ధిగా ఉన్నది.** చుట్టుప్రక్కల ప్రాంతాల ప్రజలందరూ ఆహార కొరతతో బాధపడుతూ ఉండగా, యోసేపు సూచుంచిన ప్రణాళిక ద్వారా ముందుగానే నిల్వచేయబడిన సమృద్ధియైన ధాన్యమును కలిగియుండిరి.

**వచనము 55.** ఈ వచనములో ఫరో ఏరీతిగా ప్రజలను యోసేపు వైపునకు మళ్లించెనో తెలియును : ఆ దేశస్థులు ఆహారము కొరకు ఫరో వద్ద మొర్ర పెట్టగా, అతడు – **మీరు యోసేపు వద్దకు వెళ్లి, అతడు చెప్పునది చేయుడి అనెను.** యోసేపు ఆ ధాన్యమును పంచుటకు సర్వాధికారము కలిగియుండెను.

**వచనములు 56, 57. కరువు భూమ్యంతటా వ్యాపించునప్పుడు** అతడు **కొట్లన్నిటిని విప్పించి, ఐగుప్తులో కరువు మరి ఎక్కువగా ఉన్నందున ఆహారమును వారికే అమ్మెను.** అదే సమయములో, దేవుడు **భూమిపై ఉన్న ప్రజలందరినీ** యోసేపు ద్వారా దీవించుచుండెను (12:2 చూడుము). **లోకమంతయు కరువు బహు ఎక్కువగా ఉన్నందున** అనేకులు **ఐగుప్తునకు ఆహారము** [అతని నుండి] **కొనుక్కొనుటకు** వచ్చుచుండిరి. “లోకమంతయు” అనే ఈ పదజాలమును అక్షరార్థముగా తీసుకొనకూడదు. ప్రాచీన కాలములో ప్రజలకు పరిమితమ దృష్టికోణం ఉండేది మరియు చాలా సార్లు ప్రపంచంలో కేవలం వారికి తెలిసిన ప్రజలు మరియు దేశములలోతో కూడిన చిత్రాత్మక భావనలను ఉపయోగించేవారు. ఈ కథనంలో, “లోకమంతయు” అను మాట ఐగుప్తు చుట్టూ ఉన్న ప్రజలు మరియు దేశములకు సంబోదిస్తుంది.[25]

## అన్వయము

### విశ్వాసము: శ్రమపడుట, వేచియుండుట మరియు ప్రతిఫలం పొందుట

### (అధ్యాయము 41)

ఒక యవ్వనస్తునిగా, యోసేపు తన అన్నలచే అమ్మివేయబడి ఐగుప్తులో బానిసగా ఉన్నప్పుడు తన జీవితము ఇక నిజముగా ముగిసింది అని

అనుకొనియుండవచ్చు. ప్రాచీన కాలములో బానిసల యొద్ద నుండి స్వేచ్ఛ, గౌరవము మరియు వారసత్వము దొంగిలింపబడేవి. యోసేపు తన దేశము నుండి సంకెళ్లతో బంధింపబడి తీసుకొని పోబడుచున్నపుడు కేవలము రెండు స్థిరమైన విషయాలను అతనికి బాగా అంటిపెట్టుకొని యుండవచ్చు: తనను అతి మిక్కిలిగా ప్రేమించిన తండ్రి యొక్క జ్ఞాపకాలు మరియు తన జీవితము కొరకు దేవుడు ఒక ప్రణాళిక కలిగి యున్నాడు అనుటకు అతనికి కలిగిన కొన్ని అసాధారణమైన కలలు (37:3-10). ఒక వ్యక్తి తన ఇంటి నుండి బలవంతముగా ఐగుప్తులో బానిసగా ఉండుటకు తీసుకొని పోబడగా, అటువంటివానికి మంచి జరుగుట చూచి అతడు ఖచ్చితముగా ఆశ్చర్యపడి ఉంటాడు. బానిసలు బ్రతికి ఉన్న వస్తువులుగా చూడబడే ఆ రోజులలో యోసేపు తన యెడల మంచిగా ప్రవర్తిస్తారన్న హామీ లేదు. అతని యజమాని అతనికి సాధారణమైన జీవిత సంతోషాలు అనగా పెళ్లి చేసుకొని ఒక కుటుంబమును కలిగి ఉండుటకు ఎటువంటి అవకాశాలు ఇచ్చే పరిస్థితి లేదు. ఆ బంధకముల నుండి స్వేచ్ఛగా ఆనందించే ఆశ గాని, అతని జీవితము ఒక గుర్తింపును కలిగి ఉండును అనే వాగ్దానము గానీ లేవుకాని సమాధే గమ్యముగా ఉన్నట్లు అతని జీవితము ఉన్నది.

యోసేపు ఖచ్చితముగా అబ్రాహాముకు, ఇస్సాకుకు మరియు తన తండ్రియైన యాకోబుకు కలల ద్వారా దేవుడు ప్రత్యక్షమగుటను వినియుండవచ్చు. దేవుడు వారిని నడిపించి, ఆపదల నుండి తప్పించి అద్భుతమైన ఆశీర్వాదములు ఇచ్చెను. ఈ సంగతులను గూర్చిన జ్ఞాపకము అతను ఐగుప్తులో బానిసగా ఉన్న ఏండ్లన్నీ బలపరచి ఉండవచ్చు. ఈ సంగతులే అతడు తన దేవుని యందు తనకున్న విశ్వాసమును గూర్చి పోతీఫరు భార్యతోను (39:2-5, 9), చెరసాల అధికారితోను (39:21-23), ఫరో యొక్క పానదాయకునితోను (40:8) మరియు నేరుగా ఫరోతోను (41:16, 25) సాక్ష్యమిచ్చుటకు బలమునిచ్చెను.

*తన ప్రజలను గూర్చి మరియు దేశములను గూర్చియు దేవుని ఉద్దేశము బయలిపరచబడుటకు విశ్వాసమునకు చరిత్ర యొక్క సుదూర అవగాహన కొన్నిసార్లు అవసరమగును.* ఐగుప్తునకు నడుచుకుంటూ వెళ్లుచున్న సమయములో యోసేపు తన బాల్యదినములను మరియు తన చిన్న వయస్సులో చుసిన కలలను జ్ఞాపకము చేసుకొని యుండవచ్చు. అతడు "ఆ కలలను ఇచ్చిన దేవుడు నాకు గొప్ప భవిష్యత్తును ఇవ్వగలడా? నా కుటుంబము మరలా నన్ను చూచునా? అలా కాకపోతే, వారు నా ఎదుట ఎట్లు సాగిలపడుదురు? భూమిపై ఉన్న సకల కుటుంబాలు దీవించబడుటకు దేవుని ప్రణాళికలో నాకు పాత్ర ఉన్నదా?"

యోసేపు ఎదుర్కొనిన మరియు సహించిన ప్రతీ పరిస్థితి ఈ ప్రశ్నలన్నిటికీ సరియైన ముగింపును ఇవ్వలేదు. పరాయి దేశములో ఒక బానిసగా అతడు దేవునిపై ఉన్న విశ్వాసమును అభివృద్ధి చేసుకొనుట వైపు మొగ్గుచూపెను.

ఐగుప్తులో తనతో శయనించుటకు ప్రేరేపించిన తన యజమానుని భార్యకు అతడిచ్చిన జవాబులో ఇది మనకు కనబడును. అతడు ఆమె యొక్క కోరికను త్రోసిపుచ్చెను ఎందుకనగా, అది తన యజమానుడు తనపై ఉంచిన నమ్మకమును పాడుచేయును మరియు "దేవునికి విరోధముగా పాపము" కట్టుకొందును (39:9) అని చెప్పెను.

పోతీఫరు ఇంటిలో యోసేపు యొక్క విశ్వాసమునకు మరియు యథార్థతకు అతడు ఆశించిన దానికి వ్యతిరేకమైన ప్రతిఫలము పొందెను. పోతీఫరు భార్య తన భర్తతో యోసేపుపై అబద్ధము పలికినపుడు, బానిసయైన యోసేపు చెప్పినదానికి తన భార్య చెప్పినదానికి అతడు చివరికి యోసేపును చెరసాలకు పంపుటకు బలవంతము చేయబడెను. జైలు అధికారి అతనిని పట్టించుకొనుటకు ముందు ఎంతకాలము అతడు చెరసాలలో ఉండెనో మనకు తెలియజేయబడలేదు; అయిననూ, యోసేపు తన యజమాని యొద్ద కనుపరచిన విస్వాశ్యాతను మరలా నిరూపించుకొనుటకు ఎక్కువ సమయము పట్టలేదు (39:3, 4). అప్పుడు ఆ జైలు అధికారి యోసేపును ఖైదీలందరిపైనా నాయకునిగా నియమించెను (39:22).

ఇక్కడ మరొకసారి రచయిత ఫరో తన పానదాయకునిపైన మరియు భక్ష్యకారునిపైన కోపించి ఎంత కాలము అయినదో తెలుపలేదు; కానీ వారికి చాలా కఠినమైన శిక్షకు చెరసాలకు పంపెను. యోసేపు వారి దుఃఖముఖములు చూచినప్పుడు, దానికి గల కారణము అడుగగా వారికొచ్చిన కలలను తెలిపిరి. వారికి రాజు యొక్క మంత్రగాళ్లను గాని జ్ఞానులనుగాని కలుసుకొనే అవకాసము లేనందున, వారి కలల భావమును తెలియజెప్పువారు వారికెవ్వరును లేకపోయిరి (40:5-8a).

తాను అన్యాయముగా చెరసాలకు పంపబడిన కాలమును పట్టించుకోకుండా, యోసేపు తన విశ్వాసమును అటు ఇటు చెదరిపోకుండా పట్టుకొనెను. తన విశ్వాసమునకు సాక్ష్యముగా, ఆ అధికారులకు "భావమును చెప్పుట దేవుని ఆధీనమే" అని చెప్పెను (40:8b). యోసేపు ఆ ఇద్దరి కలలను తనకు తెలియజేయమని కోరినది తనకు వాటి భావమును చెప్పగలనని తెలుపుటకు కాదు. తాను దేవుని యొక్క ప్రతినిధిని మాత్రమె అని అతడు యెరుగును.

యోసేపు ఆ కలల భావమును చెప్పిన రీతిగానే అవి నెరవేరెను. పానదాయకుడు మరలా రాజు బల్ల యొద్ద ద్రాక్షారసమును పోయుటకు వెళ్లెను, భక్ష్యకారుడు చంపబడెను. ఆ పానదాయకుడు యోసేపును గూర్చి ఫరోకు చెప్పుటను మరచినందున, యోసేపు యొక్క నిరుత్సాహము మరియు ఆవేదన అలాగే ఉండిపోయెను (40:23). అతని విశ్వాసము మరి రెండు సంవత్సరములు ఐగుప్తులో గొప్ప స్థానము పొందుటకు పరీక్షింపబడెను.

*సరియైన సమయము వచ్చినప్పుడు దేవుడు తన ఉద్దేశమును*

*నెరవేర్చుటకు తన ప్రజలను పైకి లేపును.* ఈ యోసేపు యొక్క కథ మనకు దేవుడు మానవుని కాలమాన ప్రకారము పనిచేయదు అని తెలియును. దేవుడు అబ్రాహామును యవ్వనస్తుడిగా ఉన్నపుడే ఎందుకు పిలువలెదో మరియు అతనికి వంద సంవత్సరాలు, శారాకు తొంబై సంవత్సరాలు వచ్చు వరకు ఎందుకు వారికి పిల్లలను ఇవ్వలేదో మనకు అర్థము కాదు. ఇస్సాకునకు నలబై సంవత్సరాలు (25:20) వచ్చు వరకు దేవుడు అతనికి భార్యను ఎందుకు ఇవ్వలేదో, అరవై సంవత్సరాల (25:26) వరకు ఎందుకు ఇద్దరు కుమారులను ఇవ్వలేదో మనకు ఆశ్చర్యముగా అనిపించును. దేవుడు యాకోబును తన భార్యలతోను, పిల్లలతోను తిరిగి వాగ్దాన దేశములోనికి వచ్చుటకు ముందు లాబానుకు లాభము కలుగునట్లు ఎందుకు మోసపోనిచ్చెను? మనకు కనిపించే జవాబు ఏమిటంటే, ఒక కుమ్మరి సారెపై జిగట మన్నుతో పాత్రలు తయారుచేయునట్లు తన ప్రజల జీవితాలను కూడా మలుచును. ఒకవేళ ఆ మట్టి తన చేతి నుండి జారిపడినను, మరలా, మరలా ఆ మట్టిని ఒక ఉపయోగకరమైన పాత్రగాను, ఈ లోకమంతటినీ దీవించు తన ఉద్దేశమునకు తగినట్టుగా రూపించును (యిర్మీయా 18:1-4).

కొందరు ఎక్కువగాను, కొందరు తక్కువగాను మూలపురుషులందరూ కుమ్మరి చేతిలో తిరిగి రూపింపబడవలసి వచ్చెను. ఈ మలిచే ప్రక్రియ కొందరికి ఎక్కువగాను, కొందరికి తక్కువగాను సమయము తీసుకోనును. మోషే దేవుడు అతనిని దాస్యములో ఉన్న ఇశ్రాయేలీయులను విడిపించుటకు ఎంత సమయము పట్టెను? ఒక యవ్వనస్తునిగా ఫరో యొక్క కుమార్తెకు కుమారునిగా పెరిగెను. అతడు ఐగుప్తు యొక్క సకల విద్యలు అభ్యసించి "మాటలయందును, క్రియలయందును ప్రవీణుడై యుండెను" (అపొ. 7:22). అతడు నలువది ఏండ్లవాడై ఉన్నపుడు ఒక ఇశ్రాయేలీయుని బాదిస్తున్న ఒక ఐగుప్తీయుని చంపెను. "తన సహోదరులు తన ద్వారా వారికి విడుదల ఇచ్చునని అర్థం చేసుకుంటారని" అతడు అనుకొనెను (అపొ. 7:23-25). కానీ, ఆ హత్యను గూర్చి అంతటా తెలిసినపుడు అతని సహోదరులు కూడా అతని ద్వేషించిరి. అతడు అరణ్యమునకు పారిపోయి నలువది సంవత్సరములు ఉండవలసి వచ్చెను. మోషే ఎనబై సంవత్సరాల వాడైనప్పుడు దేవుడు అతనిని ఇశ్రాయేలీయులను విడిపించుటకు పిలిచెను.

అదేరీతిగా, దేవుడు యోసేపును కుడా తన దైవిక కుమ్మరి చక్రంపై మలచవలసి వచ్చెను. బానిసత్వము ద్వారాను, చెరసాల ద్వారాను, ముప్పై సంవత్సరాలకు యోసేపు ఒక అర్హమైన పాత్రగా రూపింపబడి ఈ లోకమునకు దీవేనకరముగా ఉండుటకు సిద్ధమాయెను (యిర్మీయా 18:4-6 చూడుము). ఎప్పుడైతే యోసేపు తన అప్రయోజకత్వమును గుర్తించెనో, ఆ సమయము దేవుడు యోసేపును చెరసాల నుండి విడిపించి ఫరో సింహాసనమునకు ప్రక్కన, ఐగుప్తు దేశమునకు రాజ్యాదికారిగా నియమించుటకు సరియైనది. ఇదంతయు

కేవలము అతడు నేర్చుకున్న విధేయత ద్వారా కలిగెను; కలల భావమును వివరించుటకు తనకు ప్రత్యేకమైన జ్ఞానము కలదని ఎన్నడునూ అనలేదు. దానికి బదులుగా అతడు, “ఇది నా వలన కాదు, దేవుడే ఫరోకు క్షేమకరమైన ఉత్తరమిచ్చునని” పలికెను (41:16). అతడు ఏడు సమృద్ధియైన సంవత్సములు వాటి తరువాత ఏడు కరువు సంవత్సములను గూర్చి ఫరో కల భావమును తెలిపినప్పుడు, దేవునికే మహిమ ఇచ్చెను (41:25-32).

దేవుడు ఒక గొప్ప ఉన్నత స్థానములో ఉంచుటకు యోసేపును శ్రమల ద్వారా, పరీక్షల ద్వారా సంసిద్ధపరచెను. తరువాత, ప్రజలు తన ఎదుట సాగిలపడినపుడు, అతని హృదయము గర్వముతో ప్రఫులితము కాదు. అదే సమయములో దేవుడు ఫరో హృదయమును తాకగా, రానున్న సమృద్ధియైన సంవత్సరాల తరువాత కరువు సంవత్సములకు తగిన ఏర్పాట్లు చేయుటకు ఫరో యోసేపుకు ఐగుప్తు అంతటిపై పూర్తి అధికారము ఇచ్చెను. జ్ఞానియైన సొలొమోను తరువాత పలికిన మాట ఇక్కడ దేవుడు నిరూపించెను: యెహోవా చేతిలో రాజు హృదయము నీటి కాలువల వలె ఉన్నది. ఆయన తన చిత్తవృత్తి చొప్పున దానిని త్రిప్పును (సామె. 21:1). దాని అర్థము మనుష్యుడు నీటిని అనేక రకాలుగా మళ్ళించునట్లు దేవుడు అధికారులను తమ ఇష్టమునకు వ్యతిరేకముగా చేయునట్లు బలవంతము చేయునని కాదు. బదులుగా, దేవుడు చరిత్రలో దైవకృతమైన కార్యములు చేస్తాడని మరియు వాటిలో ప్రజలు స్వాభావికంగా దేవుని చిత్తమునకు అనుగుణంగా స్పందిస్తారని ఇది మనకు చెబుతుంది. ఈ రీతిగా దేవుడు యోసేపును చెరసాల నుండి ఫరో కుడిపార్శ్వమునకు తీసుకొని వచ్చెను.

యోసేపు కథ దేవుడు ఒక పాపిని తన ప్రియమైన తండ్రిగా ఇంటికి స్వీకరించే విధానానికి సాదృశ్యముగా ఉన్నది. యేసు ప్రభువు చెప్పిన తప్పిపోయిన కుమారుని యొక్క ఉపమానములో ఆ యవ్వనస్తుడు తన ఆస్తిలో భాగము తీసుకొని తనకు నచ్చిన విధముగా ఇంటిని విడిచిపోయెను. అతడు దూరదేశము వెళ్లి అక్కడ దుర్వ్యాపారముతోను, వేశ్యలతోను తన ధనమంతటినీ వృథా చేసెను. చివరిగా, స్నేహితులు, డబ్బు మరియు సరియైన ఆహారము లేక పందులను మేపుటకు వెళ్లెను (లూకా 15:11-32). యోసేపు ఒక యవ్వనస్తునిగా తన తండ్రికి ప్రియమైన కుమారునిగా ఉన్నందున తన సహోదరులచే ద్వేషించబడి, బానిసగా ఉండుటకు అమ్మివేయబడెను. అతడు దూరదేశమున (ఐగుప్తు), మొదటిగా ఒక బానిసగాను, తరువాత ఒక ఖైదీగాను ఉన్నాడు. ఈ ఇద్దరు యవ్వనస్తులు కుడా నిరాశ్రయులైనవారే. ఈ సందర్భములో యోసేపు తన ఇహలోక తండ్రిని, తనకు భవిష్యత్తు యొక్క గొప్పతనము గూర్చి కలలు ఇచ్చిన పరలోక తండ్రిని (దేవుడు) జ్ఞాపకము చేసుకొనెను. తప్పిపోయిన కుమారుడు తన తండ్రిని (దేవునికి ప్రతిరుపముగా) గూర్చి, ఇప్పుడు అతడు ఉన్న పందుల కాపరి

స్థితి కన్నా తన సేవకులను ఎంతో గొప్పగా చూసుకొనును అని జ్ఞాపకము చేసుకొనెను. అతడు మరలా తన తండ్రి ఇంటికి తిరిగి ఒక సేవకునిగా లేక బానిసగా వెళ్లాలనుకొనెను.

యోసేపు ఆ కలల భావమును వివరించినప్పుడు పరలోకపు తండ్రిని (దేవుని) గౌరవించినందున, రాజు అతనిని చెరసాల నుండి బయటకు రప్పించెను. అతనికి శుభ్రపరచి (బహుశా అతని తల వెంట్రుకలు, గడ్డము క్షౌరము చేయబడి) రాజ వస్త్రములు ధరింపచేసెను. ఇదే విధముగా ఆ తప్పిపోయిన కుమారుడు తన ఇష్టప్రకారముగా చేసుకొనిన దాని ద్వారా నిరాశలో ఉండెను. ఇంచుమించు ఇదే రీతిగా, ఆ కుమారుడు తన తండ్రి ఇంటికి ఒక బానిసగా తిరిగి వెళ్లాలని ధైర్యం తెచ్చుకొనినప్పుడు, అతని తండ్రి అతనిని కౌగలించుకొని మరియు ముద్దుపెట్టుకొని స్వీకరించెను. అతని తండ్రి ఆ కుమారునిని ఒక తిరుగుబాటు చేసినవానిగా చూచుట లేదు. అంతేకాక, ఆ దాసులు పందుల మధ్య నుండి వచ్చిన అతనిని శుభ్రముగా కడగమని ఆజ్ఞ పొందిరి. ఆ తండ్రి ఒక ప్రశస్త వస్త్రమును ధరింపచేసెనని చదువుదుము (లుకా 15:22, 23).[26]

యోసేపును తన క్రొత్త స్థానములోనికి ఆహ్వానించినప్పుడు, ఫరో అతని మెడలో ఒక బంగారు గొలుసు వేసి, తన ఉంగరమును అతని చేతికి పెట్టెను. ఈ గుర్తులన్నీ యోసేపునకు రాజ్యాధికారమునిచ్చి, తనకు మరియు రాజు తనకిచ్చిన భార్యకు కావలసిన వాటి కొరకు ఎంత డబ్బైనా ఖర్చుపెట్టుకోవచ్చుననే హక్కు ఇచ్చుటను చూపును. ఆ రాజ ఉంగరమును ముఖ్యముగా రాబోవు ఏడు సంవత్సరముల కరువు దినములను ఎదుర్కొనుటకు ఆహారము నిల్వ చేసే కొట్లు కట్టుటకును, ఆహారము సేకరించు పనివారిని పెట్టుటకును, దానిని భద్రపరచుటకును, అది జాగ్రత్తగా నిల్వ చేయుటకును వెచ్చించవలసిన గొప్ప మొత్తములోని సొమ్మును ఆమోదించుటకు ఉపయోగించవలెను.

తప్పిపోయిన కుమారుడు మరలా తిరిగి వచ్చినప్పుడు, అతని తండ్రి అతనికి ఉంగరము పెట్టెను,[27] అంతేకాక ప్రశస్తమైన వస్త్రమును, కాళ్లకు చెప్పులును ఇచ్చెను. అతనిని ఒక పనివానిగా లేక దాసునిగా కాక, మరలా కుమారుని స్థానములోనికి హెచ్చించెను. అతడు తన స్వాస్థ్యమంతటినీ దుర్వ్యాపారము ద్వారా పోగొట్టినను, మరలా అతని తండ్రి అతనిని నమ్మి అతని భవిష్యత్తుకు కావలసినది కొనుక్కొనుటకు అపరిమితమైన భాగ్యమును ఇచ్చెను.

ఫరో ఏ రీతిగా యోసేపును చరసాల నుండి రప్పించి, అన్ని విధములైన, సంపదలు మరియు ఘనత ఇచ్చి ఆశీర్వదించాడో అది ఇచ్చెనో అదేరీతిగా ఆ తండ్రి (దేవుడు) సుదూర దేశము నుండి వచ్చిన తప్పిపోయిన కుమారునిని ఆహ్వానించినదానిని పోలియుంది. తన కృప ద్వారా అతనిని క్షమించి సంపదతో మరియు ఘనతతో దీవించెను. దేవుని పిల్లలకు నేటి దినమున ఇదే నిరీక్షణ కలదు. దేవునికి మనము ఎంత దూరముగా జీవించినను ఆయన మనకు

తండ్రియై ఉన్నాడు. ఆయన మనము ఇంటికి తిరిగి రావాలని ఎంతో ఆశతో ఎదురు చూస్తున్నాడు. మనలను కుమారులుగాను, కుమార్తెలుగాను తిరిగి స్వీకరించాలని ఆశిస్తున్నాడు; తన అత్యున్నతమైన కృప ద్వారా మనలను ప్రేమిస్తున్నాడు మరియు క్షమిస్తున్నాడు.

*క్రైస్తవులు అసహ్యాకరమైన గతమును మరచి నూతన జీవితమును దాని యొక్క అవకాశములను, ఆశీర్వాదములను మరియు బాధ్యతలను చూస్తూ ముందుకు సాగి పోవలెను.* కొందరు తమ జీవితాలను ఇద్దరు దొంగలు అనగా "నిన్న" మరియు "నేడు"ల మధ్య సిలువవేతురు. గతించిన నేరముల యొక్క అపరాధ భావం మనలను నేటి ఆశీర్వాదముల నుండి దూరం చేయకూడదు. యేసు ప్రభువు "రేపటిని గూర్చి చింతించకుడి; . . . ఏనాటి కీడు ఆనాటికి చాలును" అనెను (మత్తయి 6:34). జరిగినదాని గూర్చి లేక జరగబోయేదానిని గూర్చిన ఆందోళన తనకు తాను పరాజయం పొందుటకు కారణమగును.

పదమూడు సంవత్సరాల ఎటువంటి స్వేచ్ఛ లేకుండిన తరువాత–మొదటిగా బానిసగా ఆ తరువాత ఖైదీగా ఉన్న యోసేపు ఐగుప్తు దేశ సింహాసనమునకు తీసుకుపోబడెను. రాజు తన తరువాత స్థానంలో రాజ్యానికి రెండవ అధికారియైన యోసేపునకు భార్యను, గొప్ప సంపదలను, మరియు రాబోయే కరువును ఎదుర్కొనుటకు సిద్ధపడుటలో ఉపయోగించుటకు కావలసిన రాజ్యాధికారమును ఇచ్చెను. యోసేపు జరిగిన చెడ్డ జ్ఞాపకాలను గూర్చిగాని, తనకు తరువాత ఏమి సంభవించునో అనే భయము గానీ లేకుండా నమ్మకముగా ఉండెను. బైబిలులో వ్రాయబడిన ప్రకారం అతడు సమయమును జ్ఞానముతో ఉపయోగించుకొని, ఆశీర్వాదములు అనుభవించుచూ తన బాద్యతలు నిర్వహించెను.

దేవుడు తన ప్రజలుగా ఉండుటకు పిలిచినా వారి యొద్ద నుండి ఇంకేమి ఆశించును? అటువంటి పిలుపును గూర్చి మాట్లాడుట సులువే కానీ పాటించుట కష్టము. ఒక చెరసాలలో ఉన్న ఖైదీ క్రైస్తవునిగా మారితే అతడు రెండు పరిస్తితులలో ఇబ్బందులు ఎదుర్కొనును. మొదటిగా, గతంలో తాము చేసిన దుష్ట క్రియలను బట్టి బాధింపబడుదురు. కొన్నిసార్లు ఈ జ్ఞాపకాలు వారి మనస్సులోకి వెళ్లి క్రీస్తులో వారి ఆనందాన్ని దొంగిలించును. దేవుడు వారిని క్షమించేనని తెలిసినను, తమ్మును తాము క్షమించుట కష్టముగా చూతురు. రెండవదిగా, అనేకులు: "నేను ఎప్పటికైనా విడుదల పొందుదునా? నేను ఒక ఉద్యోగమును పొందుదునా? నేను ఎక్కడ జీవింతును? నా స్నేహితులు మరియు కుటుంబ సభ్యులు నన్ను మరలా అంగీకరించి ఒక నూతన ప్రారంభం చేయుటకు నాకు సహాయం చేస్తారా?" అని తమ భవిష్యత్తును గూర్చి చాలా గంటలు ఆందోళన పడుదురు. నిజానికి, ఒక వ్యక్తి నేర చరిత్రను కలిగి ఉండుట వల్ల తన జీవితాంతము కొందరి నమ్మికను పొందుకోలేని పరిస్థితులు అతనికి ఎదురవ్వచ్చు. యోసేపు వలె ప్రతీ ఖైదీ సంపదలు, ఉన్నత స్థితినీ పొందలేక పోవచ్చు. ఒక

క్రైస్తవునిగా మనం చేయగలిగినది,దేవుడు యోసేపు చేసిన రీతిగా, ఒక క్రొత్త వ్యక్తి జీవించుటకు,నూతన ద్వారములు తెరువబడుటకు ప్రతీ రోజు దేవునిపై నమ్మికయుంచుటకు నిశ్చయించుకొనవలెను.

దేవుని యొక్క గొప్ప సేవకులు కొందరు తమ యొక్క నమ్మకమైన పరిచర్యను బట్టి చెరసాల పాలైరి. ఉదాహరణకు యిర్మీయా, మతాధికారులతోను, కుటుంబముతోను ఎంతో హింసించబడెను. రాజకీయ వ్యతిరేకుల ద్వారా జైలులో పెట్టబడెను (యిర్మీయా 11:21; 15:15; 17:18-20; 20:2, 10; 38:6). బాప్తిస్మమిచ్చు యోహాను హేరోదును తన సహోదరుని భార్యయైన హేరోదియాతో కలిగిఉన్న వ్యభిచార బంధమును బట్టి ఖండించినందుకు చెరసాలలో పెట్టుట మాత్రమె కాక చంపించిరి (మార్కు 6:17-29). అపొస్తలుడైన పౌలు ఖైదీగా ఉన్న దేవుని పిల్లలకు మంచి ఉదాహరణ. 2 కొరింథీ వ్రాసే సమయానికి ఎన్నో సార్లు చెరసాలలో పెట్టబడెను (2 కొరింథీ. 11:23); ఆ తరువాత యెరుషలేములోను, కైసరియలోను మరియు రోమా నందు, చివరిగా ఇంచుమించు క్రీ.శ. 67లో హతసాక్షి ఆయెను (2 తిమోతి 4:6-8).

పౌలు తన వెనుక ఉంచుకోవలిసిన చీకటి క్రియలు కలిగియున్నాడు. అతడు క్రైస్తవుడు కాకముందు సంఘ హింసను, చెరసాలలో వేయుటను మరియు క్రైస్తవులను చంపుటను కుడా ప్రోత్సహించెను (అపొ. 7:58-8:3; 26:9-11; 1 తిమోతి 1:12-16). గతమును మార్చలేము కనుక, పౌలు ఈ సంఘటనలు తన పరిచర్యకు ఆటంకము కాకుండా చూసుకొనెను. అతడు క్రైస్తవులందరినీ వెనుకున్నవి మరచి “ముందున్న వాటికై వేగిరపడుడి” అని కోరెను. “క్రీస్తు యేసునందు దేవుని ఉన్నతమైన పిలుపునకు కలుగు బహుమానమును పొందవలెనని గురి యొద్దకే పరిగెత్తుచున్నాను” అని చెప్పెను (ఫిలిప్పీ. 3:13, 14). మనము గతమును మార్చలేము మరియు భవిష్యత్తును నియంత్రించలేము కనుక ప్రతీ రోజు శ్రేష్ఠమైన రోజుగా జీవించుటకు ప్రయత్నించవలెను.

అనుదినము ఎదురయ్యే శ్రమల మధ్య, నిరుత్సాహముల మధ్య మంచే జరుగును అనుకొనుట చాల కష్టము; దానకి కొంత మానసిక క్రమశిక్షణ అనగా దేవుడిచ్చిన ప్రతీ రోజును బట్టి ఆనందించుచు ఇతరులకు మనము దీవెన కరముగా ఉండుటకు దేవునికి అప్పగించుకొనవలెను. ఖైదీలు కూడా తోటి ఖైదీలతోను, కాపలాదారులతోను మాట ద్వారా కాని, క్రియ ద్వారా కానీ సంతోషముగా సంభాషించే అవకాశాలు ఉంటాయి. యోసేపు తాను ఒక నమ్మకమైన వాడనని ఈ రీతిగానే తెలియపరచెను. జైలు అధికారి దీనిని ఒక మాదిరిగా చూసి, “మిగిలిన ఖైదీలందరినీ” యోసేపునకు అప్పగించెను (39:21-23).

ఇప్పుడు కూడా యోసేపు తాను ఒక బానిసగా ఉండుటకు అమ్మివేయబడుట మరచుట కష్టముగా ఉండెను. జరిగిపోయిన దానికి బాధ్యులు ఎవరు అని

ఆరోపించుటకు బదులు, అతడు, "నేను హెబ్రీయుల దేశాములోనుండి దొంగిలింపబడితిని" అనెను (40:15). కొంతమట్టుకు, తన సహోదరులు తనకు చేసిన దానిని, ఒక బానిసగాను మరియు ఐగుప్తులో ఒక ఖైదీగాను తనకు వారు కలిగించిన హృదయ వేదనను జ్ఞాపకముంచుకొనెను. ఒకవేళ యోసేపు తనకు చేయబడిన అన్యాయమును గూర్చి చింతించువాడైతే, ఐగుప్తు దేశానికి ఒక నాయకునిగా అతడు ఉండలేడని దేవునికి తెలుసు.

మానసిక వైద్యులు ఒక వ్యక్తి తనను తాను క్షమించుకొనుటకు అవసరంలో ఉన్న ఒకనికి సహాయం చేయుట ఒక మార్గమని అందురు. దేవుడు ఒక బానిసగా, ఖైదీగా జీవితములో హీన స్థితిలో ఉన్న యోసేపును తన కాలములోనే ఉన్నత స్థానమునకు అనగా ఐగుప్తు దేశ రాజ్యాదికారిగా ఉన్నత స్థానములో ఉంచుటకు పిలిచే సమయానికి అతని వయస్సు ముప్పై సంవత్సరాలు. ఈ హోదాలో ఉన్న యోసేపు తన సహోదరులు తనపై చూపిన ద్వేషమును గూర్చి ముఖ్యముగా ఆలోచించలేడు. అతని అధికారమునూ మరియు బలము రాబోతున్న ఏడేండ్ల కరువు సంవత్సరాల కొరకు ధాన్యము నిల్వ చేసే కొట్లు కట్టించుటకును, సమృద్ధియైన సంవత్సరాలలో పండిన పంటను సేకరించుటకును ఉపయోగించవలెను.

దేవుడు యోసేపు యొక్క భార్యయైన అసేనతును దీవించి ఇద్దరు కుమారులను ఇచ్చెను; వారికి పెట్టబడిన పేర్లు ద్వారా యోసేపు యొక్క పని ఐగుప్తీయులకు మాత్రమే కాక, యోసేపునకు కుడా అర్థవంతముగా ఉండెను. తన మొదటివానికి " దేవుడు నా సమతా బాధను నాతండ్రి ఇంటివారినందరిని నేను మరచిపోవునట్లు చేసెనని" చెప్పి "మనష్షే" అని పేరు పెట్టెను (41:51). రెండవవానికి "ఎఫ్రాయీము" అనగా "నాకు బాధ కలిగిన దేశమందు దేవుడు నన్ను అభివృద్ధి పొందించెను" అని పేరు పెట్టెను (41:52). ఒకప్పుడు యోసేపు ఒక బానిసగాను ఏమీ లేనివానిగాను ఉన్నాడు కానీ ఇప్పుడు ఫలవంతమైన వివాహ జీవితము, ఇద్దరి కుమారులకు తండ్రిగా ఉన్నాడు. అతడు ఐగుప్తు దేశ ప్రజలకును, చుట్టూ ఉన్న దేశాములకును, కనానుకును, తన వద్దకు ఆహారము కొరకు వచ్చువారందరికీ ఆహారమిచ్చుటలో ఇంకా ఉన్నతమైన విధానములో ఫలవంతముగా ఉండును.

***ముగింపు.*** అబ్రాహాము మరియు అతని సంతానము ద్వారా నెరవేర్చగోరిన ఆశను అనగా "ఆశీర్వాదముగా ఉండుట," యోసేపు ద్వారా నేరవేర్చబడుచుండెను (12:2).[28] అతడు పోతీఫరుకు అతని ఇంటివారికి, జైలు అధికారికి మరియు తన తోటి ఖైధీలకును ఆశీర్వాదముగా ఉండెను (39:1-5, 20-23). దేవుని ఆశీర్వాదములు యోసేపు ద్వారా ఐగుప్తు దేశమంతటికీ మరియు తన సొంత ప్రజలకు కుడా ప్రవహించెను.

## సూచనలు

[1]Alfred J. Hoerth, *Archaeology and the Old Testament* (Grand Rapids, Mich.: Baker Books, 1998), 57. [2]John Bright, *A History of Israel*, 3d ed. (Philadelphia: Westminster Press, 1981), 60. [3]K. A. Kitchen, *On the Reliability of the Old Testament* (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 2003), 347. Ahmose ఐగుప్తు నుండి Hyksosను బహిష్కరించి పద్దెనిమిదో రాజ వంశమును స్థాపించెను. అతడు ఒకవేళ "యోసేపును ఎరుగని" "కొత్త రాజు" అయి ఉండవచ్చు (నిర్గమ. 1:8). వారు విదేశీయులు మరియు ముప్పుగా పరిగణించెను గనుక, అతడు ఇశ్రాయేలీయులను బానిసలుగా చేసెను; మరియు వారు మోషే కాలము మరియు నిర్గమము వరకూ అదే స్థితిలో ఉండిపోయిరి. [4]Ronald Youngblood, Notes on Genesis, in *The NIV Study Bible*, ed. Kenneth Barker (Grand Rapids, Mich.: Zondervan Publishing House, 1985), 67. [5]Ludwig Koehler and Walter Baumgartner, *The Hebrew and Aramaic Lexicon of the Old Testament*, study ed., trans. and ed. M. E. J. Richardson (Boston: Brill, 2001), 1:353. "మాంత్రికుడు" (חַרְטֹם, *chartom*) అను పదము మోషే కాలములో ఐగుప్తు జ్యోతిష్క-పండితులను (నిర్గమ. 7:11, 22; 8:7, 18, 19; 9:11) మరియు దానియేలు కాలములో బబులోనులో ఉన్నవారిని వివరిస్తుంది (దానియేలు 1:20; 2:2). [6]K. A. Kitchen, "Magic and Sorcery," in *The New Bible Dictionary*, ed. J. D. Douglas (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1962), 768–70. [7]John H. Walton, Victor H. Matthews, and Mark W. Chavalas, *The IVP Bible Background Commentary: Old Testament* (Downers Grove, Ill.: InterVarsity Press, 2000), 72. [8]Bruce K. Waltke, *Genesis: A Commentary* (Grand Rapids, Mich.: Zondervan Publishers, 2001), 531. [9]Victor P. Hamilton, *The Book of Genesis: Chapters 18—50*, The New International Commentary on the Old Testament (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1995), 498. [10]Donald B. Redford, *A Study of the Biblical Story of Joseph (Genesis 37—50)* (Leiden: E. J. Brill, 1970), 206–7.

[11]Walton, Matthews, and Chavalas, 72. [12]"మర్యాద చేయుట" అనునది נָשַׁק (*nashaq*) నుండి వచ్చినది అక్షరాలా దాని అర్థము "ముద్దు." ఈ సందర్భములో, రాజు యొక్క పాదాలను ముద్దాడుట అనునది సంప్రదాయము కాబట్టి, మర్యాద చేయుటకు ఒక అలంకారముగా ఉపయోగించబడుతున్నట్లు కనబడుతుంది. (Milton C. Fisher, נָשַׁק, in *TWOT*, 2:606.) [13]Roland de Vaux, *Ancient Israel: Its Life and Institutions*, trans. John McHugh (London: Darton, Longman & Todd, 1961), 125, 130. [14]యోసేపు స్థానమునకు ఉపయోగపడే ఆరు బిరుదులను W. A. Ward అందించారు: "ఎగువ మరియు దిగువున ఉన్న ఐగుప్తు ధాన్యగారాల యొక్క పర్యావేక్షకుడు, రాజ ముద్ర ధరించినవాడు, దేవుని యొక్క తండ్రి, రెండు భూభాగముల ప్రభువు యొక్క మహా సేవకుడు, సభికులందరికంటే ముందున్నవాడు, దేశమంతటికి అధిపతి" (W. A. Ward, "The Egyptian Office of Joseph," *Journal of Semitic Studies* [April 1960]: 150). [15]Francis Brown, S. R. Driver, and Charles A. Briggs, *A Hebrew and English Lexicon of the Old Testament* (Oxford: Clarendon Press, 1962),

1058. [16]K. A. Kitchen, "Joseph," in *The New Bible Dictionary*, 658–59. [17]Waltke, 533. [18]అదే విధముగా, దానియేలు మరియు అతని ముగ్గురు స్నేహితులకు బబులోను సంస్కృతిలో విలీనం చేయుటకు బబులోను పేళ్లు ఇయ్యబడినవి (దాని. 1:6, 7). [19]Hamilton, 507–8. [20]మొదటి ఉదాహరణలో, అది వాక్యములో మొదటి అక్షరము కాబట్టి "దేవుడు" అనునది పెద్దది చేయబడినది; ఏదేమైనా, అన్యుడైన, ఫరో యోసేపు యొక్క "దేవుడు" ఇమిడియున్న అందరి దేవుళ్లలో ఒకడని ఒకవేళ అనుకొనియుండవచ్చు.

[21]R. K. Harrison, "Asenath," in *The International Standard Bible Encyclopedia*, rev. ed., ed. Geoffrey W. Bromiley (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1979), 1:314. [22]K. A. Kitchen, "Potipherah," in *The New Bible Dictionary*, 1012. ఈ కాలపు, ఆధునిక ఆంగ్ల అనువాదములు "Potipherah" లోని చివరి "h" ను విడిచిపెడుతున్నాయి ఎందుకనగా అది పలుకుట లేదు. [23]"హీలియోపోలిస్" అనికూడా అనవచ్చు, దాని అర్థము "సూర్యుని [ఆరాధన] నగరము." [24]ఆదికాండములో మిగిలిన చోట్ల, "సముద్రపు ఇసుక రేణువులు" అనునది అబ్రాహాము, ఇస్సాకు మరియు యకోబుల యొక్క అసంఖ్యక వారసులను సూచించుటకు ఉపయోగిస్తారు (22:17; 32:12). [25]ప్రపంచమంతటిని సూచిస్తూ క్రొత్త నిబంధన కూడా ఇవే వ్యక్తీకరణలు కలిగియుంటుంది (లూకా. 2:1; అపొస్తలుల కార్యములు 2:5; కొలస్సీ. 1:5, 6 చూడండి.). [26]అయినప్పటికీ, విశ్వాసము మరియు బాప్తిస్మము ద్వార పశ్చాత్తాపపడుతున్న పాపులు దేవుని పిల్లలగుదురు మరియు క్రీస్తు యొక్క నీతిచే కప్పబడుదురు (గలతీ. 3:26, 27). [27]ఒక వ్యక్తి స్వతంత్రుడో లేదా కుమారుడో అనుదానికి ఇవి గుర్తులు, మరియు దాసుడు కాదు. (I. Howard Marshall, *The Gospel of Luke: A Commentary on the Greek Text*, The New International Greek Testament Commentary [Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1978], 610–11.) [28]12:2లోని వాక్యము హెబ్రీ వాక్యములో ఒక ఆజ్ఞ. భూమిమీదనున్న కుటుంబములన్నిటి మీదకు మూలపురుషులు ఆశీర్వాదములు తీసుకొనిరావలెను (18:18; 22:18; 28:14 చూడండి).